

తెలంగాణ

ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 246 బుధవారం 7 అక్టోబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం యువత ముందుకు రావాలి



మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం యువత ముందుకు రావాలని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా రామాయంపేటలో గవర్నర్ శుక్లా మంగళవారం పర్యటించారు.మెదక్ – సిద్దిపేట నేషనల్ హైవే 765 DG వెంట జీడిమామిడి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. – మిగతా2లో

ఇందిరమ్మ టవర్స్ కాంట్రాక్టర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు



సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనల మేరకు ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు. ఏడాదిలోపే వీటిని పూర్తి చేసి లబ్ధిదారులకు తాళాలు ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం వేగవంతం చేసే కాంట్రాక్టర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తామని చెప్పుకొచ్చారు. ఒక నెల ముందుగా పూర్తి చేస్తే రూ.45 లక్షలు, రెండు నెలల ముందుగా పూర్తి చేస్తే రూ.90 లక్షల ప్రోత్సాహకం అందిస్తామని పేర్కొన్నారు.

– మిగతా2లో

డ్రోన్లను అడ్డుకునేందుకు చేపల వలలతో రక్షణ ఏర్పాటు చేసిన పాక్



డ్రోన్ల దాడులు పెరిగిపోతున్నాయి.. శత్రువును ఎదుర్కోవాలి. అందుకు యాంటీ డ్రోన్ వ్యవస్థలు ఉన్నాయి. కానీ అవి ఖరీదైనవి. మరి పాకిస్థాన్ ఏం చేసింది? ఏకంగా చేపలు పట్టే వలలనే భద్రతా కవచంగా మార్చేసింది. ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లోని సైనిక, పోలీస్ చెక్‌పోస్టుల పై డ్రోన్ దాడులు పెరుగుతుండటంతో. వాటిని అడ్డుకు నేందుకు ఫిషింగ్ నెట్స్‌ను ఏర్పాటు చేస్తోంది.ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్‌లో తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ – మిగతా2లో

హర్మూజ్ జలసంధిలో నౌక పై దాడి.. 11 మంది భారత నావికులకు గాయాలు

హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకపై మరోసారి దాడి

గాయపడిన సిబ్బందిని ఒమన్ ఆసుపత్రికి తరలించి చికిత్స

నౌకలపై దాడులను తీవ్రంగా ఖండించిన భారత ప్రభుత్వం



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పర్యవేక్షణలో దసరా ఉత్సవాల ఏర్పాట్లు షురూ.

- ఈనెల 11 నుండి 20 వరకు ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు.

శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య చేతుల మీదుగా సరిగ్గా 16 ఏళ్ల క్రితం అంటే 2010 జూన్ 17న ప్రతిష్టించిన మహా పుణ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం. గుప్పెడు మందితో మొదలైన అమ్మవారి ఆలయం నేడు లక్షలాది మంది భక్తుల విశ్వాస క్షేత్రంగా విరాజిల్లుతోంది. 16 ఏళ్ల క్రితం బండి సంజయ్ కుమార్ సంకల్ప బలంతో కొలువైన ఈ దేవాలయం దినదిన ప్రవర్ధమానమై వెలుగొందుతూ జిల్లా ఎల్లలు దాటి ఇతర రాష్ట్రాలకు, దేశ సరిహద్దులను దాటి వివిధ భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమైంది.



– మిగతా2లో

కేబీఆర్ పార్క్ చుట్టూ పై ఓవర్లు రద్దు..



కొత్త స్టీల్ బ్రిడ్జికి తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్

కొత్తగా స్టీల్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం

ఈ నిర్ణయంతో ప్రభుత్వానికి సుమారు రూ. 1200 కోట్ల ఆదా

కేబీఆర్ పార్క్ చుట్టూ వన్-వే ట్రాఫిక్ విధానం శాశ్వతం

వచ్చే ఏడాదికల్లా కొత్త వంతెన పూర్తి చేస్తామన్న జీహెచ్ఎంసీ

2

సీఎం రేవంత్ రెడ్డి కుటుంబం పై ఆరోపణలు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబం పై ఆరోపణలు చేస్తూ వివాదాస్పద బ్యానర్లు ఏర్పా టు చేసిన కేసులో భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నేత, ఆ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్‌ను గోపాలపురం పోలీసు లు మంగళవారం అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్‌లోని మెడికవర్ ఆసుపత్రి వద్ద అభ్యంతరకర రీతి లో బ్యానర్లు ప్రదర్శించారన్న అభి యోగం పై ఆయన్ను అదుపు లోకి తీసుకున్నారు. – మిగతా2లో

మాజీ మావోయిస్టులను తమ పార్టీలోకి ఆహ్వానించిన కవిత

ప్రజాసేవ చేసేందుకు మాజీ మావోలు తమ పార్టీలో చేరాలన్న కవిత

వేములవాడ ఆలయంలో మేత, నీరు లేక గోవులు మరణిస్తున్నాయని ఆవేదన

కాంగ్రెస్ ప్రభుత్వం దిశానిర్దేశం కోల్పోయిందని వ్యాఖ్య



2

ఇందిరమ్మ టవర్స్ కాంట్రాక్టర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు

కుత్బుల్లాపూర్ గాజుల రామారంలో ఇళ్ల కోసం 7 వేల మందికి పైగా దరఖాస్తు చేశారని.. వీరిలో 5,218 మందిని అర్హులుగా గుర్తించామని మంత్రి పొంగులేటి తెలిపారు. బహిరంగ లక్కీ డ్రా ద్వారా 480 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఆన్‌లైన్‌లో పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేశామని స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్‌లో మూడు విడతల్లో మరిన్ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తామని వివరించారు. ప్రస్తుతం 7.5 ఎకరాల స్థలం అందుబాటులో ఉందని చెప్పుకొచ్చారు.

పేదల సొంతింటి కలను కార్యరూపంలోకి తెస్తున్నాం..

ఇతర ప్రభుత్వ, హౌసింగ్ శాఖ భూములను గుర్తించి ఇళ్ల నిర్మాణం చేపడతామని మంత్రి పొంగులేటి అన్నారు. ఈ ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ఉద్ఘాటించారు. లబ్ధిదారులు నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు. పేదల సొంతింటి కలను కార్యరూపంలోకి తెస్తున్నామని అన్నారు. 23 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడుతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పర్యవేక్షణలో దసరా ఉత్సవాల ఏర్పాట్లు షురూ.

కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా కష్టాల్లో ఉన్నవారికి కొండంత అండగా దీక్ష తీసుకున్న వారికి ధైర్యంగా భక్తులకు ఆత్మీయ తల్లిగా మహాశక్తి అమ్మవారిని భక్తులు కొలుస్తున్నారు. "అమ్మ దగ్గరకు వచ్చాను అంతా అమ్మ చూసుకుంటుంది." అనే విశ్వాసం భక్తుల హృదయాల్లో నిలిచింది. ఈ పుణ్య క్షేత్రం ఏడాది పొడువునా ప్రత్యేక పూజలందుకుంటూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో అలరారుతూనే ఉంది. ఇక దసరా నవరాత్రులు ఇక్కడ హైలైట్‌గా నిలిచాయి. విజయవాడ దుర్గమ్మ ఆలయ ఉత్సవాలను తలపించేలా దసరా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం ఈ ఆలయ ప్రత్యేకత.

బండి పర్యవేక్షణలో దసరా ఉత్సవాల ఏర్పాట్లు షురూ.

ఈ ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుడికి కేవలం దర్శనం మాత్రమే కాదు భక్తి అనుభూతి సేవా స్పర్శ సంప్రదాయ వైభవం కుటుంబ ఆత్మీయతను అందించే ఆధ్యాత్మిక క్షేత్రంగా మహాశక్తి దేవాలయం తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. మరో మూడు రోజుల్లో ఈ మహిమాన్విత క్షేత్రంలో నవరాత్రి ఉత్సవాలు ఆరంభం కాబోతోండటంతో భక్తులందరి దృష్టి ఈ క్షేత్రంపైనే ఉంటుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లు ఆలయ నిర్వాహకులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పర్యవేక్షణలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

భవానీ దీక్షాపరులతో కిటకిటలాడనున్న మహాక్షేత్రం.

శ్రీమహాశక్తి ఆలయం ప్రతిష్టించిన తొలిరోజుల్లో బండి సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులతోపాలు గుప్పెడు మంది మాత్రమే నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భవానీ మాలాధారణ గావించి దీక్ష తీసుకునే వారు. ఈ 16 ఏళ్లలో ఊహించని రీతిలో భవానీ దీక్షాపరుల సంఖ్య ఎక్కువైంది. వేలాది మంది భవానీ దీక్ష తీసుకుని అమ్మవారి సేవలో తరిస్తున్నారు. గత రెండేళ్లలో దుర్గామాల వేసుకునే యువకుల సంఖ్య రెట్టింపైంది. అమ్మవారికి ఇష్టమైన ఎరుపు రంగు వస్త్రాలతో దీక్ష ధరించి అమ్మవారిని కొలుస్తున్నారు. దుర్గామాత దీక్షాపరులతో ఈ పుణ్యక్షేత్రం దసరా నవరాత్రి ఉత్సవాల్లో సందడిగా మారబోతోంది. 108 రోజుల దీక్ష, మండల దీక్ష, నవరాత్రి దీక్ష, ఎన్ని రోజులు దీక్ష చేసినా లక్ష్యం ఒక్కటే "అమ్మవారి ఆశీస్సులు పొందాలి అమ్మను నమ్ముకుని ముందుకు సాగాలి." అన్నదే భక్తుల సంకల్పంగా మారింది.

అమ్మ దర్శనమే కాదు...అన్న ప్రసాదం హైలైట్.

అన్నదానం ఇక్కడ ఒక సేవ కాదు, ఒక సంప్రదాయం. మహాశక్తి సన్నిధిలో అన్నదానానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఈ శ్రీ మహాశక్తి ఆలయానికి వచ్చే భక్తులందరికీ ప్రతినెల సంకట హర చతుర్థి రోజున షడ్రుచులతో రుచికరమైన అన్నప్రసాదాలు వడ్డిస్తున్నారు. ఆరోజు వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని భుజిస్తుంటారు. దసరా నవరాత్రి ఉత్సవాలు జరిగినన్ని రోజులు ఇక్కడ అమ్మవారిని దర్శించుకునే వేలాది మందికి రుచికరమైన భోజనం వడ్డిస్తారు. ఎంతమంది వచ్చినా సరే చిట్ట చివరి వరుసలో కూర్చున్న ఆఖరి భక్తుడికి సైతం లేదనకుండా ఆప్యాయతతో భోజనం వడ్డించడం ఇక్కడి ప్రత్యేకత. చిట్టచివరి వరుసలో కూర్చున్న భక్తుడి వరకు అదే శ్రద్ధ అదే రుచి అదే ఆత్మీయత లభిస్తోంది. భక్తుడు అమ్మవారిని దర్శించుకుని బయటకు వెళ్లేటప్పుడు "అమ్మను చూశాం" అనే అనుభూతితో పాటు "అమ్మ ప్రసాదం తిన్నాం" అనే తృప్తితో వెళ్లేలా అన్నదానాన్ని నిర్వహిస్తుండటం ఇక్కడి విశేషం.

ఏడాది పొడువునా అధ్యాత్మిక కార్యక్రమాలతో అలరారుతున్న పుణ్యక్షేత్రం.

మహాశక్తి దేవాలయంలో నవరాత్రులు మాత్రమే కాదు ఏడాది పొడవునా ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయి. ఏటా వచ్చే హిందూ పండగలు, పవిత్ర మాసాల సమయంలోనూ ఆలయాన్ని అందంగా ముస్తాబు చేసి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తుండటం ఆనవాయితీగా మారింది. ఉగాది పంచాంగ వేడుకలు, భద్రాద్రి తరహాలో శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహిస్తారు. శ్రావణ మాస వేడుకలు సైతం హైలైట్ గా నిలుస్తాయి. వరలక్ష్మీ వ్రతం సహా శ్రావణ మాసంలో మహిళా భక్తులతో ఆలయం సందడిగా మారుతోంది. వసంత పంచమి సందర్భంగా బాసరను తలపించేలా సామూహిక అక్షరాభ్యాసం కొనసాగుతోంది. మహాశివరాత్రి రుద్రాభిషేకం, సంకటహర చతుర్థి గణేశ్ హోమం,ఆషాఢంలో శాకాంబరి ఉత్సవాలు, నాగుల చవితి సందర్భంగా నాగేంద్రస్వామికి అభిషేకం, గణేశ్ నవరాత్రుల్లో ప్రత్యేక పూజలు, కృష్ణాష్టమి వేడుకలు, దీపావళి వేడుకలు, కార్తీక మాసంలో అయ్యప్పస్వామి పడిపూజ, సంక్రాంతిలో గోదా కళ్యాణం, ద్వాదశి సందర్భంగా తులసీ కళ్యాణం, ఇలా ప్రతి పండుగకు ఒక ప్రత్యేకత ఉంది. ప్రతి పూజకు ఒక ప్రత్యేక వైభవం ఉంది. ప్రతి భక్తుడికి ఒక ప్రత్యేక అనుభూతి కలుగుతోంది.

ఆధ్యాత్మిక వేడుక దాండియా మరో హైలైట్.

శ్రీ మహాశక్తి ఆలయంలో ఆధ్యాత్మిక వేడుక దాండియా మరో హైలైట్‌గా మారనుంది. వినోదంగా కాకుండా పూర్తి భక్తి పారవశ్యంలో నిర్వహించే వేడుకగా దాండియా నిర్వహిస్తున్నారు. కొద్ది మందితో మొదలైన దాండియా నేడు వేలాది మంది పాల్గొనే భక్తి పారవశ్య కార్యక్రమంగా ఎదిగింది. ఇది కేవలం వినోదం కోసం కాదు. అమ్మవారిని స్మరిస్తూ భక్తి భావనతో కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకునే ఆధ్యాత్మిక వేడుకగా దాండియాను ఆలయ నిర్వాహకులు నిర్వహిస్తున్నారు.

10 రోజులు 10 పది ఆధ్యాత్మిక అనుభూతులు.

ఈనెల 11 నుండి 20 వరకు అంటే పదిరోజుల పాటు మహాశక్తి ఆలయంలో నిర్వహించే నవరాత్రి ఉత్సవాలు రోజుకో ప్రత్యేకతను సంతరించుకోనుంది. బాలాత్రిపురసుందరి నుంచి గాయత్రీదేవి వరకు, అన్నపూర్ణ నుంచి మహిషాసురమర్దిని వరకు, లలితాదేవి నుంచి మహాలక్ష్మి వరకు, దుర్గాదేవి నుంచి రాజరాజేశ్వరి వరకు, అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. 108 రకాల నైవేద్యం... చండీ పారాయణం, లక్ష్మీ పూజ, సహస్రనామ పారాయణం, చండీ హోమం, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానం ఇవన్నీ కలసి కరీంనగర్‌లో నవరాత్రి వైభవానికి కొత్త శోభను తీసుకురానున్నాయి.

భక్తులారా...తరలిరండి.

అక్టోబర్ 11 నుంచి 20 వరకు కరీంనగర్ శ్రీ మహాశక్తి దేవాలయం నిర్వహించే నవరాత్రి ఉత్సవాల కు భక్తులందరూ భారీ ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఉత్సవాల్లో పాలు పంచుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపినిచ్చారు. "ఇది కేవలం నవరాత్రి ఉత్సవాలు కాదు. అమ్మను ఆరాధించే పది రోజుల పర్వదినం. భక్తిని అనుభవించే పది రోజుల ఆధ్యాత్మిక ప్రయాణం. మహాశక్తి తల్లిని అక్కున చేర్చుకునే పది రోజుల మహోత్సవం. "అమ్మ దగ్గరకు రండి అమ్మ ఆశీస్సులు తీసుకెళ్లండి." అని కోరారు.

హర్మూజ్ జలసంధిలో నౌకపై దాడి.. 11 మంది భారత నావికులకు గాయాలు

ఒమన్ తీరంలోని హర్మూజ్ జలసంధిలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ జలసంధి గుండా ప్రయాణిస్తున్న పనామా జెండాతో కూడిన 'ఎంటీ ఆన్ పీస్' అనే వాణిజ్య నౌకపై మంగళవారం రాకెట్ దాడి జరిగింది. ఈ ఘటనలో 11 మంది భారత నావికులతో సహా మొత్తం 12 మంది సిబ్బంది గాయపడ్డారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ నౌకలో మొత్తం 19 మంది సిబ్బంది ఉండగా, వారిలో 17 మంది భారతీయులే. దాడి జరిగిన వెంటనే ఒమన్ అధికారుల సహకారంతో గాయపడిన వారిని సమీపంలోని ఖసాబ్ నగరంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నౌకపై జరిగిన ఈ దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. బాధితులను ఆసుపత్రికి తరలించడంలో సహకరించిన ఒమన్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ ప్రాంతంలో వాణిజ్య నౌకలపై దాడులు కొనసాగుతుండటంపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పౌర మౌలిక సదుపాయాలు, వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడాన్ని తక్షణమే నిలిపివేయాలని, అంతర్జాతీయ జలమార్గాల్లో నౌకాయానం, వాణిజ్యం సజావుగా సాగేలా చూడాలని పిలుపునిచ్చింది.

డ్రోన్లను అడ్డుకునేందుకు చేపల వలలతో రక్షణ ఏర్పాటు చేసిన పాక్

ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్‌లో తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) డ్రోన్లతో దాడులు చేస్తోందని పాకిస్థాన్ ఆరోపిస్తోంది. ఈ దాడుల నుంచి భద్రతా కేంద్రాలను కాపాడుకునేందుకు అధునాతన యాంటీ డ్రోన్ వ్యవస్థలకు బదులుగా తక్కువ ఖర్చుతో ఈ 'జుగాడ్' (చిట్కా)కు దిగింది. హంగు జిల్లాలోని సర్కీ పియాలా పోలీస్ చెక్‌పోస్టుపై ఏప్రిల్ 16న డ్రోన్ దాడి జరిగింది. ఆ తర్వాత టీటీపీ మిలిటెంట్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఒకరు చనిపోగా.. పలువురు గాయపడ్డారు. ఆఫ్ఘన్ సరిహద్దుకు దగ్గరగా ఉన్న హంగులో ఈ ఏడాదిలోనే 16 డ్రోన్ దాడులు జరిగినట్లు సమాచారం. దీంతో చెక్‌పోస్టుల పైకప్పులు, చుట్టూ ఉన్న గోడల మధ్య ఫిషింగ్ నెట్స్‌ను కడుతున్నారు. డ్రోన్ వస్తే దాని ప్రొపెల్లర్లు వలలో చిక్కుకోవాలన్నది ప్లాన్. ఒకవేళ డ్రోన్ వలపై పేలినా.. పేలుడు శకలాలు నేరుగా నేలపై పడకుండా గాల్లోనే చెదిరిపోయే అవకాశం ఉందని పాకిస్థాన్ భద్రతా సిబ్బంది చెబుతున్నారు. ఒక్క చెక్‌పోస్టును ఇలా కప్పేందుకు సుమారు 1,400 డాలర్లు.. అంటే దాదాపు రూ.1.30 లక్షలు ఖర్చవుతుందని అల్‌జజీరా కథనం పేర్కొంది. అదే యాంటీ డ్రోన్ వ్యవస్థల ధర మాత్రం ఐదు వేల డాలర్ల నుంచి ఏకంగా 50 లక్షల డాలర్ల వరకు ఉంటుందని సమాచారం. దీంతో పాక్ సైన్యం ప్రస్తుతం 'ఖరీదైన టెక్నాలజీ ఎందుకు.. వల ఉంటే చాలదా?' అన్నట్టుగా వ్యవహరిస్తోంది. కోహట్, కరక్, బన్నూ, లక్కీ మార్వత్, డేరా ఇస్మాయిల్ ఖాన్ జిల్లాల్లోని సైనిక స్థావరాల వద్ద ఇప్పటికే ఈ వలలను ఏర్పాటు చేసినట్లు సమాచారం. అయితే ఈ పద్ధతిపై నిపుణులు మాత్రం పెద్దగా నమ్మకం పెట్టుకోవడం లేదు. ఫిషింగ్ నెట్స్ రక్షణ ఇవ్వలేవని హెచ్చరిస్తున్నారు. పోలీస్ స్టేషన్లు, చెక్‌పోస్టులే ఎప్పుడూ డ్రోన్ల లక్ష్యాలు కావని.. కీలక ప్రాంతాలను టార్గెట్ చేసి భారీ ప్రభావం చూపించడమే మిలిటెంట్ల ఉద్దేశం కావచ్చని సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ సెక్యూరిటీ స్టడీస్‌కు చెందిన ఇమ్తియాజ్ గుల్ అన్నారు. డ్రోన్లు గాల్లోకి ఎగిరిన వెంటనే వాటిని గుర్తించి అడ్డుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్ ఇప్పటికే చైనా, టర్కీకి చెందిన యాంటీ డ్రోన్ వ్యవస్థలను ఉపయోగిస్తోంది. అయితే వాటి సామర్థ్యాలపై గత ఏడాది ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రశ్నలు తలెత్తాయి. దీంతో అమెరికాకు చెందిన పవర్‌యూఎస్ సంస్థ నుంచి యాంటీ డ్రోన్ వ్యవస్థను తీసుకునే ప్రయత్నం చేస్తోంది. మరోవైపు టీటీపీ కూడా డ్రోన్ దాడులను పెంచుతోంది. 2025 డిసెంబర్‌లో ప్రత్యేక డ్రోన్ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు సమాచారం. చౌకగా లభించే కమర్షియల్ డ్రోన్లకు మార్పులు చేసి దాడులకు ఉపయోగిస్తున్నట్లు పరిశోధనలు చెబుతున్నాయి. 2026 తొలి ఆరు నెలల్లో ఖైబర్ పఖ్తున్‌ఖ్వాలో 341 డ్రోన్ దాడులను అడ్డుకున్నట్లు పాకిస్థాన్ ప్రకటించింది. మరో 100 దాడుల్లో సుమారు 30 మంది భద్రతా సిబ్బంది చనిపోగా.. 90 మంది గాయపడ్డారు. డ్రోన్ యుద్ధంలో ఒకవైపు టెక్నాలజీ పరుగులు పెడుతుంటే.. పాకిస్థాన్ మాత్రం ప్రస్తుతానికి చేపల వలలతో వాటిని పట్టుకునే ప్రయత్నం చేస్తోంది.

మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం యువత ముందుకు రావాలి

మెదక్ జిల్లా రామాయంపేటలో గవర్నర్ శుక్లా మంగళవారం పర్యటించారు. మెదక్ – సిద్దిపేట నేషనల్ హైవే 765 DG వెంట జీడిమామిడి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. 45 కిలోమీటర్ల మేర జీడి మొక్కలు NHAI నాటనుంది. నేషనల్ హైవే 765పై రామాయంపేట నుంచి సిద్దిపేట వరకు జీడీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని గవర్నర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం అనుకుంటే ఏదైనా సాధించి తీరుతుందని తెలిపారు. గతంలో గ్రామాల్లో తుపాకుల గర్జనలు ఉండేవని చెప్పుకొచ్చారు. అలాంటి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలకు విముక్తి కల్పించామని వెల్లడించారు. దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. అందరం కలిసికట్టుగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని గవర్నర్ పేర్కొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి కుటుంబం పై ఆరోపణలు

ఈ ఘటనకు సంబంధించిన వివరాల ప్రకారం, మెడికవర్ ఆసుపత్రికి సంబంధించి రూ. 13,200 కోట్ల మేర ఆర్థిక లావాదేవీలు జరిగాయని ఆరోపిస్తూ క్రిశాంక్ తన అనుచరులతో కలిసి ఆసుపత్రి వెలుపల బ్యానర్లు ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ముఖ్యమంత్రి చిత్రపటాన్ని ఉపయోగిస్తూ, ఆయనకు అభినందనలు తెలుపుతున్నట్లుగా వ్యంగ్యంగా వీటిని రూపొందించారు. దీనిపై కాంగ్రెస్ నాయకుడు మెట్టు సాయి కుమార్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్), సైబర్ క్రైమ్ విభాగాలకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు అక్టోబర్ 5న హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో క్రిశాంక్, 'మీడియా తెలంగాణ" ప్రతినిధులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్లు 353(2), 352 కింద కేసులు నమోదయ్యాయి. అరెస్టుకు ముందు క్రిశాంక్ ఈ వ్యవహారంపై స్పందిస్తూ, వివాదాస్పద లావాదేవీల ద్వారా నల్లధనాన్ని తెల్లధనంగా మార్చుకున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కుటుంబానికి చెందిన వ్యాపార ఆస్తులు, ఆర్థిక లావాదేవీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)తో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే కేసులో గతంలో బీఆర్ఎస్ నాయకులు సాయికిరణ్, వినీత్‌లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. క్రిశాంక్ అరెస్టును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి అవినీతిని ప్రశ్నించినందుకే కక్షపూరితంగా క్రిశాంక్‌ను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందని, ప్రభుత్వ వైఫల్యాలను నిరంతరం ఎండగడుతూనే ఉంటామని ఆయన సోషల్ మీడియా వేదికగా స్పష్టం చేశారు. మరోవైపు బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని ప్రభుత్వం, కాంగ్రెస్ నేతలు కొట్టిపారేశారు.

మాజీ మావోయిస్టులను తమ పార్టీలోకి ఆహ్వానించిన కవిత

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వేములవాడలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టులు ప్రజాసేవ చేసేందుకు తమ పార్టీలో చేరాలని ఆహ్వానించారు. వారి రాకతో తమ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. పర్యటనలో భాగంగా, వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కవిత పరిశీలించారు. ఆలయ పునర్నిర్మాణంలో కాంక్రీట్ వాడటాన్ని ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు. ఆగమశాస్త్రం ప్రకారం కృష్ణశిలలతో నిర్మిస్తేనే ఆలయం వందల ఏళ్లపాటు నిలుస్తుందని, చారిత్రక వారసత్వాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. భక్తులు సమర్పించిన గోవులు సరైన మేత, నీరు లేక మరణిస్తున్నాయని, వాటికి కనీసం హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు కూడా జరపడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "అడవిని వదిలేసి వచ్చిన మాజీ మావోయిస్టులు ప్రజా జీవితంలోకి రండి.. మా పార్టీ మీకు మంచి ప్లాట్‌ఫామ్" అని కవిత పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుసంధానంగా సిరిసిల్ల-వేములవాడ ప్రాంతంలో సాగునీటి పనులు చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిశానిర్దేశం కోల్పోయిందని, అందుకే ప్రజలు తమలాంటి కొత్త పార్టీల వైపు చూస్తున్నారని విమర్శించారు. అంతకుముందు, ఆమె శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు రద్దు..

ప్రభుత్వ నిర్ణయంతో సుమారు రూ. 1,200 కోట్ల ప్రజాధనం ఆదా కానుంది. సవరించిన ప్రణాళిక ప్రకారం, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి ముఫఖంజా కాలేజీ వరకు ఆరు లేన్ల స్టీల్ ఎలివేటెడ్ కారిడార్ (స్టీల్ బ్రిడ్జి) నిర్మించనున్నారు. బంజారాహిల్స్ రోడ్ నెం.1 వైపు వెళ్లేందుకు వీలుగా దీనికి ఒక ర్యాంప్‌ను కూడా అనుసంధానిస్తారు. గతంలో ఈ పనులకు సంబంధించి కేఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్‌కు ఇచ్చిన 'లెటర్ ఆఫ్ అవార్డు'ను ఉపసంహరించుకుని, కొత్త డిజైన్ బాధ్యతలను మేఘా ఇంజినీరింగ్‌కు అప్పగించారు. భూసేకరణ వ్యయం తగ్గడం వల రూ. 800 కోట్లు, నిర్మాణ ఖర్చు తగ్గడం వల్ల మరో రూ. 400 కోట్లు కలిపి మొత్తం రూ. 1200 కోట్లు ఆదా అవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్టుపై జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ, కేబీఆర్ పార్క్ చుట్టూ గతంలో తలపెట్టిన హెచ్-సిటీ పనులను రద్దు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న వన్-వే విధానం సత్ఫలితాలను ఇస్తుండటంతో దానినే శాశ్వతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనివల్ల పెద్ద మొత్తంలో ప్రజాధనం ఆదా అవుతుందని, నాగార్జున సర్కిల్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు ఆరు లేన్ల స్టీల్ బ్రిడ్జిని నిర్మించి, వచ్చే ఏడాది నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. పర్యావరణ సున్నిత ప్రాంతంలో చెట్ల నరికివేతపై కోర్టు ఆంక్షల కారణంగా పాత ప్రాజెక్టు పనుల్లో జాప్యం జరిగింది.

సంపాదకీయం

ఆ అంక్షలు.. భావప్రకటనకు సవాలు



ప్రజాస్వామ్యంలో విమర్శకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం, అధికారుల నిర్ణయాలను విశ్లేషించడం, ప్రజాప్రతినిధుల పనితీరును ఎండగట్టడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సహజమైన ప్రక్రియ. ఈ బాధ్యతను పత్రికలు, రచయితలు, కార్టూనిస్టులు తమదైన శైలిలో నిర్వహిస్తుంటారు. అయితే, రాజకీయ కార్టూన్లపై ఆంక్షలు విధించడం ప్రారంభమైతే భావప్రకటన స్వేచ్ఛ పరిధి ఎంత అనే ప్రశ్న తలెత్తుతుంది. తాజాగా భారతీయ రాజకీయ కార్టూనిస్టు సతీశ్ ఆచార్య ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను మన దేశంలో నిలిపివేయడంతో ఈ చర్చకు మరోసారి తెరలేచింది.ఎన్నికల సంఘం పనితీరును విమర్శిస్తూ సతీశ్ ఆచార్య గీసిన కార్టూన్ల నేపథ్యంలో ఆయన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను భారత్‌లో తాత్కాలికంగా నిలిపివేశారు. భారతీయ చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ చర్య తీసుకున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ పేర్కొంది. అయితే, ఖాతా నిలిపివేతకు సంబంధించిన నిర్దిష్ట కారణాలు, అభ్యంతరకరంగా భావించిన కార్టూన్ల వివరాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ పరిణామంపై కేరళ కార్టూన్ అకాడమీ ఆందోళన వ్యక్తం చేసింది. కార్టూన్ అనేది విమర్శకు ఒక కళారూపమని, విమర్శను అణచివేసే ధోరణి పెరగడం ప్రజాస్వామ్య విలువలకు ఆందోళన కలిగించే అంశమని పేర్కొంది. ఎన్నికల సంఘంపై మరో కార్టూనిస్టు మంజుల్ గీసిన విమర్శనాత్మక కార్టూన్ కూడా భారత్‌లో అందుబాటులో లేకుండా చేశారు.ఇక్కడ ప్రధానంగా పరిశీలించాల్సిన అంశం ఏమిటంటే.. ఒక కార్టూన్‌పై అభ్యంతరం వ్యక్తం చేయడం వేరు, కార్టూనిస్టు మొత్తం ఖాతాను నిలిపివేయడం వేరు. ఒక నిర్దిష్ట చిత్రంపై చట్టపరమైన అభ్యం తరం ఉంటే, దానిపై చర్య తీసుకోవడానికి ఉన్న కారణాలను పారద ర్శకంగా వెల్లడించాలి. అయితే, మొత్తం ఖాతాను నిలిపివేయడం వల్ల ఆ కార్టూనిస్టు ఇతర రచనలు కూడా ప్రజలకు అందుబాటులో ఉండవు. కార్టూన్ అనేది కేవలం నవ్వించడానికి గీసే బొమ్మ కాదు. సమాజంలోని వైరుధ్యాలను, అధికార వ్యవస్థలోని లోపాలను, రాజకీయ నాయకుల నిర్ణయాలను వ్యంగ్యంగా చూపించే శక్తిమంతమైన మాధ్యమం. ఒక్కోసారి వందల పదాలతో చెప్పలేని విషయాన్ని ఒక కార్టూన్ స్పష్టంగా చెప్పగలదు. ఒక రాజకీయ నాయకుడిని లేదా ప్రభుత్వ సంస్థను విమర్శించడం మాత్రమే అభ్యంతరకరమైన చర్యగా పరిగణించకూడదు. వ్యంగ్యం కొంతమందికి అసౌకర్యాన్ని కలిగించినంత మాత్రాన దానిని నిషేధించాల్సిన అవసరం లేదు. విమర్శకు సమాధానం విమర్శతోనో, వివరణతోనో ఇవ్వవచ్చు. చట్టపరమైన చర్య చివరి మార్గంగా, అదీ తగిన కారణాలతోనే ఉండాలి.గత ఏడాదిలోనూ సామాజిక మాధ్యమాల్లోని రాజకీయ విమర్శలు, కార్టూన్ల తొలగింపుపై వివాదాలు చోటుచేసు కున్నాయి. భారత ప్రభుత్వం జారీ చేసిన కంటెంట్ తొలగింపు ఆదేశాలను సవాలు చేస్తూ 'ఎక్స్' సంస్థ కోర్టును ఆశ్రయించింది. ప్రభుత్వ ఆదేశాల పరిధి, వాటి పారదర్శకత, విమర్శనాత్మక కంటెంట్‌పై వాటి ప్రభావం ఈ వివాదంలో ప్రధాన అంశాలు అయ్యాయి. అంటే సోషల్ మీడియా సంస్థలు చట్టబద్ధమైన ప్రభుత్వ ఆదేశాలను పాటించాల్సిన బాధ్యత కలిగి ఉంటాయి. అదే సమయంలో, ప్రతి ఆదేశం చట్టబద్ధమైనదా, అవసరమైనదా, సముచితమైనదా అనే ప్రశ్నలు కూడా ముఖ్యమే. ఆంక్షలు విధించేటప్పుడు వాటికి స్పష్టమైన కారణాలు ఉండాలి. బాధితులకు తమ వాదన వినిపించుకునే అవకాశం, న్యాయస్థానాన్ని ఆశ్రయించే మార్గం అందుబాటులో ఉండాలి.సతీశ్ ఆచార్య ఉదంతంలోనూ నిర్దిష్ట కార్టూన్లపై అభ్యంతరాలేమిటి? ఖాతాను నిలిపివేయాల్సిన అవసరం ఎందుకు ఏర్పడింది? తక్కువ తీవ్రత కలిగిన ప్రత్యామ్నాయ చర్యలు సాధ్యమయ్యేవా? వంటి ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది. రాజకీయ కార్టూనిస్టులు కూడా తమ బాధ్యతను గుర్తించాలి. వాస్తవాల ఆధారంగా విమర్శించాలి. వ్యక్తిగత ద్వేషం, అసత్య ప్రచారం, మత విద్వేషాలకు కార్టూన్లను వేదికగా మార్చకూడదు. వ్యంగ్యం పదునుగా ఉండవచ్చు. కానీ అది సమాజంలో విద్వేషాన్ని పెంచే సాధనంగా మారకూడదు.ప్రజాస్వామ్యంలో సంస్థలపై ప్రశ్నలు రావడం వాటి బలహీనతకు సంకేతం కాదు. ప్రజలకు వాటి పనితీరును పరిశీలించే హక్కు ఉందనే విషయానికి అది నిదర్శనం. నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో అప్పటి శంకర్స్ వీక్లీలో శంకర్ అనేక విమర్శనాత్మకమైన కార్టూన్‌లు వేసేవారు. నెహ్రూ వాటిని అర్థవంతమైన విమర్శగా తీసుకున్నారే తప్ప, ఏనాడూ శంకర్ మీద చర్యలు తీసుకోలేదు. పత్రికా స్వేచ్ఛకు, ప్రజాస్వామ్యానికి అప్పటి నాయకులు ఇచ్చిన విలువ అది. సతీశ్ ఆచార్య ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నిలిపివేతపై చట్టపరమైన తుది నిర్ణయం ఏదైనా కావచ్చు. కానీ ఈ ఘటన లేవనెత్తిన ప్రశ్న మాత్రం విస్తృతమైనది. రాజకీయ కార్టూన్లకు హద్దులు నిర్ణయించేది ఎవరు? విమర్శను అణచివేయకుండా చట్టాన్ని ఎలా అమలు చేయాలి?

వృద్ధులను గౌరవించడం, హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత







-అదనపు కలెక్టర్ భాస్కరరావు

తెహెల్కా న్యూస్ అక్టోబర్ 6 యాదాద్రి భువనగిరి:

వృద్ధులను గౌరవించడం, వారి హక్కులను పరిరక్షి ంచడం, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని యాదాద్రి భువనగిరి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమా వేశ మందిరంలోజిల్లా సంక్షేమ అధికారి, మహిళ శిశు వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అంత ర్జాతీయ వృద్ధుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ గీతం ఆలపించి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 1న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్స వాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వృద్ధుల సంక్షేమం, తల్లిదండ్రుల సంర క్షణకు సంబంధించి ప్రత్యేక చర్యలు చేపడు తోందన్నారు. వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలు వచ్చే అవ కాశం ఉన్నందున క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు .కుటుం బ సభ్యులు వృద్ధులను సరిగా చూసుకోని సంద ర్భాల్లో వారికి న్యాయపరమైన రక్షణ కల్పించే ందుకు చట్టంలో ప్రత్యే క నిబంధనలు ఉన్నాయని తెలిపారు.వృద్ధులను కుటుంబానికి భారంగా కాకుండా అనుభవం, జ్ఞానం కలిగిన మార్గదర్శ కులుగా భావించి వారికి గౌరవం, ప్రేమ, ఆప్యా యతతో కూడిన స్థానం కల్పించాలని కోరారు. వృద్ధుల హక్కులను పరిరక్షించడం, వారికి భద్రత కల్పించడం, అవసరమైన వైద్య, ఆర్థిక సహా యం అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వృద్ధులకు వృద్ధాప్య పింఛ న్లు అందిస్తూ ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోం దన్నారు. అర్హులైన వృద్ధులు ప్రభుత్వ మార్గద ర్శకాల ప్రకారం పింఛన్ తదితర సంక్షేమ ప్రయో జనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ వృద్ధులు తమ సమ స్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అందు బాటులో ఉన్న సేవలను సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవి ష్యత్తు కోసం జీవితాంతం కష్టపడతారని, వృద్ధా ప్యంలో వారికి అండగా నిలవడం పిల్లల నైతిక, సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం అధి కారులు వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శంకర్ రెడ్డి, తెలంగాణ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షు లు మాట్లాడుతూ, వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలు ఎక్కువగా ఉంటా యని, కావున ప్రభుత్వ ఆసుప తులలో వృద్ధులకు అవసరమైన అన్ని రకాల ప్రత్యేక వసతులను మరింత మెరుగు పరచాలని కోరారు. దీనిపై స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ, ప్రభు త్వ ఆసు పత్రులలో సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక క్యూ లైన్లు, ఉచిత వైద్య సేవలు, పూర్తి స్థాయిలో కల్పిస్తు న్నామని స్పష్టం చేశారు. య. వెంకటేశం, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ "తల్లి దండ్రుల, వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం – 2007" తెలం గాణ రాష్ట్ర రూల్స్ – 2011 నిబం ధనల గురించి సుదీర్ఘంగా వివరి ంచారు. పిల్లలు లేదా వారసులు వృద్ధులను నిర్లక్ష్యం చేస్తే ఈ చట్టం ద్వారా లభించే న్యాయ పరమైన రక్షణ, భరణం ఆస్తి బదలా యింపు రద్దు లాంటి హక్కులపై ఆయన వృద్ధులకు అవగా హన కల్పిం చారు.

-ఆనందకరమైన వృద్ధాప్య జీవితం:

ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మహిళా, శిశు, వికలాంగులు & వృద్ధుల సంక్షేమ శాఖ) మాట్లా డుతూ, సమాజంలో వృద్ధులు ఆత్మ గౌరవంతో, ఎటు వంటి ఆందోళనలు లేకుండా ఆనందంగా, ప్రశాం తంగా జీవించా లనేదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. వృద్ధుల రక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటు ందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో జడ్పీ సీ ఈఓ శోభా రాణి,సెర్ప్ ఇన్సెక్టివ్ ఆఫీసర్ శైలజ, రిటైర్డ్ ఎంప్లాయూస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి ,జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బందితో పాటు వివిధ రిటైర్డ్ ఉద్యోగుల సం ఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ ను అడ్డుకుంటున్న గురు శిష్యులు







-మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు ఆగ్రహం

-54వ రోజుకు సంఘీభావం తెలిపిన బీజేపీ శ్రేణులు..

-వరుసగా రెండో రోజు దీక్షా శిబిరంలో కూర్చున్న బీజేపీ నాయకులు.

తెహెల్కా న్యూస్ అక్టోబర్ 06,సూర్యాపేట:

సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ ను రాకుండా అడ్డుకుంటున్న గురు శిష్యులు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరు ద్రోహులేనని, వీరితో పాటు మాజీ మంత్రి నల్లగొండ జిల్లా ఇలాకాలో జానారెడ్డి సైతం అడ్డుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు మండి పడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సూర్యాపేటకు బుల్లెట్ రైలు స్టేషన్‌ను మంజూరు చేసినప్పటికీ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా అలైన్‌మెంట్‌ను మారుస్తూ పంపిన ప్రతిపాద నలను వెనక్కి తీసుకోవాలని, మొదటి రెండు ప్రతిపాదనల ప్రకారమే సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గత 54 రోజులుగా బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిరంతరాయంగా జరుగు తున్న రిలే నిరాహార దీక్షలకు భారతీయ జనతా పార్టీ తన సంపూర్ణ మద్దతును కొనసాగిస్తోంది. ఈ ఉద్య మంలో భాగంగా వరుసగా రెండో రోజు కూడా బీజేపీ శ్రేణులు దీక్షా శిబిరంలో కూర్చుని రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిపై నిరసన వ్యక్తం చేశారు. మంగళ వారం దీక్షా కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ మండల అధ్యక్షులు అలుగుబెల్లి సైదిరెడ్డి, పెన్‌పహాడ్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి మధు ల ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి నిరాహార దీక్షకు కూర్చున్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, సూర్యా పేట మాజీ శాసనసభ్యులు శ్రీ సంకినేని వెంకటే శ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. దీక్షలో కూర్చు న్న రూరల్, పెన్‌పహాడ్ మండలాల నాయ కులకు ఆయన పూలమాలలు వేసి సంఘీ భావం ప్రకటిం చారు.ఈ సందర్భంగా సంకినేని వెంకటేశ్వరరావు సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సూర్యాపేట జిల్లా ప్రజల పట్ల అవలం బిస్తున్న పక్షపాత, నిరంకుశ వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం మొదట రూపొం దించిన ఒకటి, రెండు అలైన్‌మెంట్ల ప్రకారం బుల్లెట్ ట్రైన్ మార్గం జాతీయ రహదారి 65 కి సమాం తరంగా చౌటుప్పల్, సూర్యాపేట, కోదాడ మీదుగా వెళ్ళాల్సి ఉంది. దీని ప్రకారం సూర్యాపేటకు స్టేషన్ కూడా మంజూరైంది. కానీ, ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూ ర్వకంగా సూర్యాపేటను నిర్వీర్యం చేయడానికి, రూటును మార్చి మూడవ ప్రతిపాదనను (ఫ్యూచర్ సిటీ, హాలియా, వాడపల్లి మీదుగా) కేంద్రానికి పంపి సూర్యాపేట ప్రజల నోటికాడి కూడును లాగేసుకుంటోంది.. రాష్ట్ర ప్రభుత్వ పెద్దల రియల్ ఎస్టేట్ లాభాల కోసమే అలైన్మెంట్ నూ మారు స్తున్నారు.కేంద్రం ఇస్తుంటే, రాష్ట్రం అడ్డుపడు తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సూర్యాపేటకు ఇప్పటి వరకు సరైన రైల్వే కనెక్టివిటీ లేదనే విషయాన్ని గుర్తించి, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇక్కడి ప్రజ లకు న్యాయం చేస్తూ స్టేషన్ మంజూరు చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రాజకీయ స్వార్థంతో రూట్ మార్పు ప్రతిపాదనలు పంపి అడ్డుపడుతోంది. కేంద్రం రైలు ఇస్తానం టుంటే, రాష్ట్ర ప్రభుత్వం నోటి కాడికి వచ్చిన బువ్వను అందరినీ అందుకోనివ్వకు ండా చేస్తోం ది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బుద్ధి చెబుతాం. ఈ అలైన మెంట్ మార్పుపై కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక అధికార పార్టీ నాయకులు తమ వైఖరిని తక్షణమే స్పష్టం చేయాలి. సూర్యాపేట ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా వ్యవహరిస్తే, రాబోయే గ్రాడ్యుయేట్ ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు, నిరు ద్యోగులు, విద్యావంతులు కాంగ్రెస్ పార్టీకి ఓటు రూపంలో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో సుధా బ్యాంకు ఎండి పెద్దిరెడ్డి గణేశ్ సాయంత్రం దీక్షలు కూర్చున్న వారికి పళ్ళ రసాలు ఇచ్చి విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ, రమణాచారి,జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, దేవుడి కుమార్, జర్నలిస్టులు భూపతి రాములు ,కందుకూరు యాద గిరి, వెలుగు వనిత, శోభ,మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్ ,అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మండల అధ్యక్షులు మాదవరపు అనిల్, సర్పంచ్ సుందరి రామారావు మరియు ఉప సర్పంచ్ లు సూర్యాపేట పెన్పహాడ్ మండలాల ప్రధాన కార్య దర్శులు, ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు ,,మో ర్చాల అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు, బుల్లెట్ ట్రైన్ సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు

దత్తాయిపల్లిలో మార్నింగ్ వాక్ చేపట్టిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

తెహెల్కా న్యూస్ భువనగిరి6-10-2026

తుర్కపల్లి మండల దత్తాయిపల్లి గ్రామంలోతెలంగాణ రాష్ట్ర ప్రభు త్వవిప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్ చేపట్టా రు.ఈ సందర్భంగా గ్రామం లోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజ లతో నేరుగా మాట్లాడి,గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పను లు, ప్రజాప్రభుత్వం అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయి లో వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మమేకమైన ఎమ్మె ల్యే బీర్ల ఐలయ్య వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హు లైన ప్రతి ఒక్కరికీ అందుతున్నా యా లేదా అనే అంశాలపై ప్రజలను అడిగి తెలుసు కున్నారు. అదేవిధంగా గ్రామంలో చేపడు తున్న అభివృద్ధి పనుల పురోగ తి,మౌలిక వసతుల పరిస్థితి, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు తదితర అంశాలను పరి శీలించారు.ముఖ్యంగా ఇందిర మ్మ ఇళ్ల నిర్మాణం, లబ్ధిదారుల పరిస్థితి,ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో వివరాలు తెలుసు కున్నారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధికార్య క్రమాల అమలులో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయో తెలుసుకుని, సమస్యలను పరి ష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజాప్రతి నిధులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసు కోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామాల అభి వృద్ధి,ప్రజల సంక్షే మమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తా మని తెలిపారు. ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలను తెలుసు కుంటూ అభివృద్ధి పనులను పరిశీలిస్తూ. దత్తాయిపల్లి గ్రామంలో ప్ర భుత్వ విప్ బీర్ల ఐలయ్య క్షేత్ర స్థాయి పర్యటన కొన సాగింది.

అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం సక్రమంగా అందేలా చూడాలి

-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

తెహెల్కా న్యూస్ భువనగిరి 6-10-2026



మున్సిపాలిటీ పరిధిలోని న్యూ రాంనగర్ కాలనీ అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడు తూ.. అంగన్వాడీ కేంద్రంలో నమోదైన చిన్నారులు,గర్భిణీ స్త్రీలు, బాలింతల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.రిజిస్టర్లో న మోదైన వారిలో ఎంత మంది ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రానికి హాజరవుతున్నారనే వివరాలను అడిగి తెలుసు కున్నారు. గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న గుడ్లు,పాలు పప్పు ధాన్యాలు తదితరపోషకా హారాన్ని ప్రతి నెలా సక్రమంగా అందిస్తున్నారా లేదా అని పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పోషకాహారం సకాలంలో అందే లా చూడాలని సూచించారు. అంగన్వాడీ కేం ద్రంలోని చిన్నారు ల్లో తీవ్ర పోషకాహార లోపం మో స్తరు పోషకాహార లోపం ఉన్న పిల్లల వివరాలను అడిగితెలుసు కున్నారు. అటువంటి పిల్లలకు బాలా మృతం అందిస్తున్నారా లేదా అని పరిశీలించారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని,వారి ఆరోగ్యం, ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. చిన్నారులకు ప్రతి రోజూ మెనూ ప్రకారం గుడ్డు,పప్పుతో కూడిన పౌష్టికా హారం అందిస్తున్నారా లే దా అని అడిగి తెలుసు కున్నారు. పిల్లలకు ఇస్తున్న గుడ్ల నాణ్యతనుజిల్లా కలెక్టర్ స్వయం గా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా శిశు,సంక్షేమ అధికారి శ్రీనివాస్, సూపర్వై జర్ అస్వర్ ఉనిస బేగం,అంగన్వాడి టీచర్ అనురాధ, ఆయా సుజాత, సంబంధిత అధికారులు తల్లులు పాల్గొన్నారు.

వెల్నీనో ప్రభావం వల్ల బీడు భూములుగా మారిన సాగుభూములు

-ఎండిపోతున్నా వరి పొలాలు!! దిక్కు తోచని స్థితిలో రైతాంగం!

-తెగుళ్ల బారి నుండి పంటలను కాపాడుకునేందుకు భగీరథ ప్రయత్నం!

-పరిహారం ఇచ్చి ఆదుకోవాలని వినతి!!

కోదాడ , అక్టోబర్ 6(తెహెల్కా న్యూస్)

వెల్నీనో ప్రాబ్లం వల్ల నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో, ఆయకట్టు నాన్ ఆయకట్టు పరిధిలో,బావుల బోర్ల కింద నాట్లు వేసిన రైతులకు నీరు అందక ఎండిపోతున్నాయివెల్ నీ నో ప్రభావం వల్ల , ఎండ తీవ్రత పెరిగి భూగర్భ జలాలు ఇంకిపోయి నీరు పోసే బోర్లు ఆగిపోవడం మూలంగా, కరెంటు కోత, ఫలి తంగా నాటిన వరిపైర్లు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.సాగర్ ఎడమ కాలువ కు అనుబంధంగా ఉన్న ఎత్తిపోతల పథకాల కింద నాట్లు అక్కడక్కడ వేసిన నాట్లు ఎండిపోవడంతో వందలాది ఎకరాల్లో పంట పశుగ్రాసంగా మారింది వానాకాలం సీజన్లో కోదాడ డివిజ న్లో , కోదాడ మండలం19500 ఎకరాలు, మునగాల మండలం 17200, నడిగూడెం మండలం 13750 ఎకరాలు, మోతేమండలం 18982 ఎకరాలు, అనంతగిరి 13145 ఎకరాలు చిలుకూరు 14900 ఏప్రిల్ మాత్రమే సాగు చేశారు సాగుచేసిన నాటి నుండి నేటి వరకు ఎండల తీవ్రత పెరిగి బావుల బోర్లలో నీరు సరిగా లేక ఎండిపో తున్నాయి దీని ఫలితంగా పంట చేతికొస్తుందో లేదో గ్యారెంటీ లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని, సూర్యా పేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి ఎకరాకు 50 వేలు పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని రైతులు, రైతు సంఘం నాయకులు కోరుతున్నారు



మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలి

-నైపుణ్యాభివృద్ధితో స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలి: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.

ఎల్బీనగర్,అక్టోబర్ 06,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్ పరిధిలోని న్యూ దిల్సుఖ్నగర్ కమ్యూనిటీ హాల్లో గత కొన్ని రోజులుగా నిర్వహి ంచిన ఉచిత కుట్టు శిక్షణ, బ్యూటీషియన్, మెహందీ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన మహిళా సోదరీమణులకు సర్టిఫికెట్లను ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి,ట్రస్ట్ చైర్మన్ కమల సుధీర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఒక మహిళ చేతిలో నైపు ణ్యం ఉంటే ఒక కుటుంబం ఆత్మవిశ్వాసంతో ముందు కు సాగుతుందని, ఒక కుటుంబం ఎదిగితే సమాజం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు.మహిళలు ఆర్థికంగా స్వావలం బన సాధించి, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలనే లక్ష్యంతో జయచం ద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్ర మాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణలో ప్రాథమిక స్థాయి నుంచి ఆధునిక కుట్టు నైపుణ్యాలతో పాటు బ్యూటీషియన్, మెహందీ వంటి ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే కోర్సుల్లో సమగ్ర శిక్షణ అందిస్తున్నట్లు వెల్లడించారు. శిక్షణను విజయ వంతంగా పూర్తి చేసిన మహిళలు ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడంతో పాటు, తమ కుటుంబ ఆర్థిక అభివృద్ధికి బలమైన పునాది వేసుకునే అవకాశం పొందుతారని అన్నారు. మహిళల నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక స్వావలంబన కోసం జయచంద్రారెడ్డి చారిట బుల్ ట్రస్ట్ భవిష్యత్తులోనూ మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి, యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి నాయుడు, నర్సిరెడ్డి, రాపోలు సుధాకర్,విశ్వ ప్రేమ్,శివాప్రకాష్, నాగలక్ష్మి, జయశ్రీ, శోభరాణి మరియు ట్రైనర్లు సునీత, భానుప్రియ, శివబిందు, అర్చనట్రస్ట్ ప్రతిని ధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,శిక్షణ పొందిన మహిళలు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.



బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు వివేక్ ఆధ్వర్యంలో మాజీ ఘనంగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు

-అన్నదానం, చీరల పంపిణీ

హైదరాబాద్ : అక్టోబర్ 06తెహెల్కా న్యూస్ ;

ముషీరాబాద్ నియోజకవర్గం బాగ్లింగంపల్లిలో బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకులు వివేక్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి స్థానిక ప్రజలకు భోజనం వడ్డించారు. అలాగే పేద, నిరుపేద మహిళలు, వృద్ధులకు చీరలను పంపిణీ చేశారు. సేవా కార్యక్ర మాల ద్వారా పేదలకు అండగా నిలవడం అభినంద నీయమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదా యకమని అన్నారు. ఆయన ఆయురా రోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించి మరింతగా ప్రజల కు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో. బి. ఆర్.ఎస్. సీనియర్ నాయకులు ఎమ్. ఎన్ .శ్రీనివాస్, రేషం మల్లేష్ ,సిరిగిరి శ్యామ్, కిషన్ రావు, కళ్యాణ్ నాయక్, రమేష్ రెడ్డి, కూరగాయల శ్రీనివాస్, నాగ భూషణం, అజయ్ కుమార్, టివి రాజు, సత్యనా రాయణ,సభేర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభి మానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



తెహెల్కా న్యూస్ భువనగిరి 6-10-2026

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమన్నీ రావిభద్రారెడ్డి గార్డెన్లో భువనగిరి శాసనసభ్యులు కుశీభం అనిల్ కుమార్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. 30వ వార్డు పహడి నగర్ కుచెంది న సల్మా సుల్తానాకి శాసన సభ్య ల చేతుల మీదుగా స్మార్ట్ కార్డు ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 30వ వార్డు మునిసిపల్ కౌన్సిల ర్ Md.లయి క్ అహ్మద్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్ర ధాన కార్యదర్శి Md.మాజహర్, నాయకులు Md.మన్సూర్,పట్ట ణ ప్రజలు తదితరులు పాల్గొ న్నారు.

స్వర్ణ గిరి దేవాలయ ఆధ్వర్యం లో ప్రభుత్వ ఆసుపత్రిలో అల్పాహారం



తెహెల్కా న్యూస్ భువనగిరి 6-10-2026

స్వర్ణ గిరి లయన్స్ ఫోర్ట్ (ఖిల్లా) ఆధ్వర్యంలో పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి లో 9.వరోజు అల్పా హారం వితరణ కార్యక్రమం నిర్వహించారు.వారు మాట్లా డుతూ.. ఆసుపత్రికి వచ్చిన రోగుల కు వారి వెంట ఉండే సభ్యులకు ఈ అల్పాహార కార్యక్రమం స్వర్ణగిరి దేవాలయ ఆధ్వర్యంలో చేస్తు న్నామని అన్నారు. ఈ కార్యక్రమంలోలయన్స్ ఫోర్ట్ (ఖిల్లా)సభ్యులు రంగాకృష్ణయ్య, కోడితల నవీన్ కుమార్,అన్నం వీరారెడ్డి,దాత్రకు దయాకర్, డాకూర్ ప్రకాష్, లయన్స్ మిత్రులు సాధనందం, బాలురాజు తదితరులు పాల్గొన్నారు.

బాలసదనం భవన ప్రారంభోత్స వ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మె ల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



తెహెల్కా న్యూస్ భువనగిరి6-10-2026

పట్టణంలోని సింగన్నగూడెం వద్ద నూతనంగా నిర్మించిన బాల సద నం భవన ప్రారంభోత్సవ కార్యక్ర మంలో భువనగిరి నియోజకవర్గ శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాలసదనంలోని బాలికలతో ఎమ్మెల్యే మాట్లాడి వారి యోగక్షే మాలను అడిగి తె లుసుకున్నారు.బాలల సంక్షేమం వారి భద్రత,విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోం దని అన్నారు. బాల సదనం ద్వా రా పిల్లలకు మెరుగైన వసతి, విద్య, సంరక్షణ అందేలా అవస రమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ కలె క్టర్ రెవెన్యూ వెంకారెడ్డి,మున్సిప ల్ చైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్,జిల్లా గ్రంథా లయ చైర్మన్ అవేస్ చిస్తి,జిల్లా సంక్షేమ అధికారి శ్రీనివాస్,డీఈ శివకు మార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ శ్రీరేఖ బాబు రావు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ని కలిసిన నూతన రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు



తెహెల్కా న్యూస్ భువనగిరి 6-10-2026

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మ న్‌గా నూతనంగా ఎన్నికైన నద్ది వెంకట్ రెడ్డి భువనగిరి నియోజ కవర్గ శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని వారి నివా సంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్ని కైన పాలక వర్గానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శు భాకాంక్షలు తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లాలో మరింత విస్తృతంగా సేవా కార్య క్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.వారి వెంట వైస్ చైర్మన్ బాలాజీ, స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యులు లక్ష్మీ నర్సింహారెడ్డి, ఇతర సభ్య లు పాల్గొన్నారు.

డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధనవతి లక్ష్మీనారాయణ నాయక్ ఆధ్వర్యంలో ఇండియా కూటమి భారీ ర్యాలీ

(జనగామ అక్టోబర్ 6 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)



ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలి: ఇండియా కూటమి నాయకులు "సేవ్ డెమోక్రసీ వీక్ -- ఓటు బచ్చ , దేశ బచ్చ " కార్యక్రమాల్లో భాగంగా ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. జనగామ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, టీపీసీసీ ఇన్‌చార్జ్ సచిన్ సావంత్, జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్, జనగామ డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధనావతి లక్ష్మీనారాయణ నాయక్, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ,మాజీ రాష్ట్ర చైర్మెన్ గంప వేణు గోపాల్, ,స్టేషన్ ఘనపూర్ సార్ ఇన్‌చార్జ్ దుద్దిల్ల శ్రీనుబాబు ,జనగామ మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలైన సీపీఐ(ఎం), సీపీఐ(ఎంఎల్) లిబరేషన్, సీపీఐ, టీజేఎస్, సమాజ్‌వాదీ పార్టీ తదితర పార్టీల నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.ఓటు చోరీపై రాహుల్ గాంధీ ముందుగానే ప్రజలను అప్రమత్తం చేశారు: సచిన్ సావంత్ఈ సందర్భంగా సచిన్ సావంత్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు పునాది అని, ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటు సురక్షితంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై ఓటు చోరీకి పాల్పడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయని, ఓటర్ల జాబితాలు, ఓటర్ల తొలగింపు, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలపై ప్రజల్లో అనేక అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని సచిన్ సావంత్ పేర్కొన్నారు."ప్రజల ఓట్లను దొంగిలించే ప్రభుత్వంగా మోదీ ప్రభుత్వం మారిందని" ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతి పౌరుడు తనఓటు హక్కుపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ అంశాన్ని ముందుగానే గుర్తించి దేశ ప్రజలకు అర్థమయ్యేలా వివరించారని సచిన్ సావంత్ పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల్లో అవకతవకలు, ఓటర్ల తొలగింపు, డూప్లికేట్ ఓటర్లు, చెల్లని చిరునామాలు వంటి అంశాలపై రాహుల్ గాంధీ ప్రజల దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.ఓటు హక్కు విషయంలో ఎలాంటి అనుమానాలకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, ఓటర్ల జాబితాలపై ప్రజలకు స్పష్టత కల్పించాలని సచిన్ సావంత్ డిమాండ్ చేశారు. డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ జనగామలో జరిగిన ఇండియా కూటమి భారీ ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ, దేశంలో జరుగుతున్న ఓటు చోరీ ఆరోపణలపై బీజేపీ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓటర్ల హక్కులను, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం ఇండియా కూటమి చేస్తున్న పోరాటంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతు ఈరోజు దేశ ప్రజాస్వామ్యాన్ని, ఓటు హక్కును కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సీపీఐ నేత సాయన్న మాట్లాడుతూ ఓటు చోరీపై బీజేపీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని, ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇండియా కూటమి చేపడుతున్న పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ర్యాలీ అనంతరం నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, ఓటు హక్కు ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు ఐక్యంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలను కొనసాగిస్తాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఇతర నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

కరువును గుర్తించడంలో కూటమి ప్రభుత్వం విఫలం

-మంత్రాలయం మండలం ను కరువు మండలంగా ప్రకటించాలని వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ధర్నా
-తహసీల్దార్ రమాదేవి కి వినతి అందజేసిన వైఎస్సార్సీపీ శ్రేణులు.

మంత్రాలయం తెహెల్కా న్యూస్ :



మంత్రాలయం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కరువును గుర్తించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్సార్సీపీ శ్రేణులు జి. భీమారెడ్డి, సి. వి. విశ్వనాథ్ రెడ్డి, దశరథ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మాజీ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య,ఉప సర్పంచ్ హోటల్ పరమేష్,మాజీ జడ్పీటీసీ రోగప్ప మాజీ వైస్ ఎంపీపీలు వెంకొబా, పులికుక్క రాఘవేంద్ర తో పాటు రైతులు, అన్ని గ్రామాల్లోని మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నాయకులతో కలిసి రాఘవేంద్ర సర్కిల్ లో ధర్నా చేపట్టి అక్కడి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ గా వెళ్లి అక్కడ బైఠాయించి సీఎం డౌన్ డౌన్ అంటు నినాదాలు చేశారు. మంత్రాలయం మండలంను కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ రమాదేవి కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో దాదాపు 13 వేల మంది రైతులు 35 వేల ఎకరాల్లో పంటలు సాగు చేయగా అందులో 29 వేల ఎకరాలు పత్తి, 3 వేల ఎకరాలు మిరప, 2 వేల ఎకరాలు వరి, వెయి ఎకరాల్లో అంతర్ పంట లను సాగు చేయడం జరిగిందని వివరించారు. రైతులకు వైఎస్సార్సీపీ హయాంలో ఫసల్ బీమ పథకం కింద మండలానికి దాదాపు రూ 70 కోట్లు రూపాయలు అందజేసింది అన్నారు. కరువు మండలంగా ప్రకటించకపోతే ఇన్ పుట్ సబ్సిడీ, ఫసల్ బీమ ద్వారా రైతులకు వచ్చే లబ్ది కొల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.

బస్సు, నిచ్చెన గుర్తుకే మన ఓటు- ఆర్టీసీలో కూటమి అభ్యర్థులను గెలిపించండి- ఏఐటీయూసీ

తెహెల్కా న్యూస్ భువనగిరి6-10-2026



భువనగిరి బస్టాండ్‌లో ఆర్టీసీ కార్మికులను కలిసిన బోలగాని సత్యనారాయణ,ఎండీ ఇమ్రాన్.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, కార్మికుల హక్కులు,ఉద్యోగ భద్ర త,పెండింగ్ బకాయిల సాధన, కార్మిక సంక్షేమ ంకోసం నిరంతరం పోరాడుతున్న ఐక్య కూటమిఎం ప్లాయిస్ యూనియన్,టీఎం యూ ఎన్ఎంయు అభ్యర్థులను గెలిపించాలని ఏఐటీ యూ సీజిల్లా అధ్య క్షులు ప్రధాన కార్యదర్శి బోలగాని సత్యనా రాయణ ఎండి ఇమ్రాన్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచార ంలో భాగంగా ఏఐటీ యూ సీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బోలగాని సత్యనారా యణ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ఆధ్వర్యంలో భువనగిరి ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులను కలిసి ఎన్నిక ల నేపథ్యంలో వారి సమస్యలు, సంఘాల కార్యాచరణ,భవిష్య త్ డిమాండ్లపై నాయకులు వివ రించారు.డ్రైవర్లు-- కండక్టర్లు, మ హిళా కండ క్టర్లు సిబ్బందికి ప్రత్యేకమైన వసతుల కోసం గ్యారేజీ సిబ్బంది ఎదుర్కొంటు న్న సమస్యల పరిష్కారం వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావిం చారు.ఆర్టీసీ కార్మికుల సమస్య లను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు,వాటిపరిష్కా రం కోసం సంఘాల ద్వారా నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందని బోలగాని సత్యనారాయణ,ఎండీ ఇమ్రాన్ పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థుల కార్యక్ర మం, కార్మికుల సమస్యలపై వారి వైఖరి, గతంలో నిర్వహించిన పోరాటాలను పరి శీలించితమ నిర్ణయం తీసుకోవాలని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మంగ,ఏఐటీయూసీ జిల్లా ఉపా ధ్యక్షులు గనబోయిన వెంకటేష్, జిల్లా కోశాధికారి సామల శోభన్ బాబు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూ నియన్ నాయకులు వడ్డేబో యిన సంతోష, రమేష్, తిరుపతి రెడ్డి కృష్ణ, రాములు,స్వామి తదితరు లు పాల్గొన్నారు.


బంగారం ధరలు


manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

24 kt	₹	1,49,180	10gms
22 kt	₹	1,36,750	10gms
SILVER	₹	2,28,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

దుండగులను కఠినంగా శిక్షించాలి

-ఏపీయూడబ్ల్యూజే డిమాండ్



మంత్రాలయం తెహెల్కా న్యూస్ ;-

కోడుమూరు ఎన్టీవీ విలేఖరి రఘు పై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని ఏపియూడబ్ల్యుజే జిల్లా ఉపాధ్యక్షుడు చాంద్ బాష , నియోజకవర్గ అధ్యక్షులు వీరశేఖర్ శెట్టి , ప్రధాన కార్యదర్శి హుసేని , కోశాధికారి సాబువలి ,ఆర్గనైజింగ్ కార్యదర్శి సూర్య నారాయణ చార్యులు ఏపియూడబ్ల్యుఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మాదప్ప లు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన మంత్రాలయం లోని కోడుమూరు ఎన్టీవీ విలేకరి రఘు పై దాడి ఖండిస్తూ ఏపియూడబ్ల్యు జే తాలూక కమిటీ మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో విలేకరుల స్వేచ్ఛ ఎక్కడుందని రాష్ట్రంలో ఎక్కడ చూసినా దాడులు జరుగుతున్నాయని తెలిపారు. నాలుగో స్తంభంగా భావించే జర్నలిస్టులపై దాడులను అరికట్టాలన్నారు. కోడుమూరు ఎన్టీవీ రిపోర్టర్ రఘుపై ఆకతాయిలు బీరు సీసాలతో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్వో రమాదేవికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏపియూడబ్ల్యుజే నాయకులు రఫి, నాగరాజు, శివ, ప్రకాష్ రెడ్డి, మైబు, వీరేష్, పరమేష్, కప్పన్న, మున్న, రవి తదితరులు ఉన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పట్వారీ శశిధర్

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 6



రానున్న రంగారెడ్డి -- హైదరాబాద్ -- మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్నికలు -- 2027 నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నల్లగండ్ల గ్రామంలో "శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి" వి. జగదీశ్వర్ గౌడ్ కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో "కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి" సామ రామమోహన్ రెడ్డి తో మరియు పలువురు నియోజకవర్గ నాయ కులతో కలిసి "ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియ, ఓటరు నమోదు, ఓటింగ్ విధానం, ఓటు హక్కు వినియో గించుకునే విధానం తదితర అంశాలపై అవగాహన గురించి, అలాగే పట్టభద్రుల సమస్యలు, యువతకు సంబంధించిన అంశాలు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన విషయాలపై నాయ కులతో చర్చించారు. ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి, పట్ట భద్ర ఓటర్లు తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరంపై కార్యక్రమంలో చర్చ జరిగింది. కార్యక్రమం అనంతరం జగదీశ్వర్ గౌడ్ ని సామ రామ మోహన్ రెడ్డి ని శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులతో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియో జకవర్గం సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయ కులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డ్స్ లో భారత ప్ర ధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో ముద్రించాలని ఆర్డీవోకి వినతి పత్రం



తెహెల్కా న్యూస్ భువనగిరి6-10-2026

భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డ్స్ లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో ముద్రించా లని ఆర్డీవోకి వినతిపత్రం సమ ర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి,కౌన్సిలర్ తుమ్మల యాస్మిన్ మా ట్లాడుతూ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రధానమంత్రిఅన్న యోజన పథకం ద్వారా రేషన్ షాపుల ద్వారా ప్రజలకు ఉచితం గా అందిస్తున్న బియ్యాన్ని కాంగ్రె స్ ప్రభుత్వం పాత రేషన్ కార్డ స్థానంలో కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డ్స్ అంటూ ప్రజలను మభ్య పెడుతున్నారని.కరోనాసమయం లోను ఇప్పటి వరకు కూడా మూ డు నెలల రేషన్ బియ్యం ఓకే సారి పంపిణీ చేసింది మోడీ అని తెలంగాణలో పంపిణీ చేసే స్మార్ట్ రేషన్ కార్డులలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫోటో ముద్రించి ప్రజలకు అందించాల ని భారతీయ జనతా పార్టీ తర ఫున రేవంత్ రెడ్డి ప్రభుత్వంన్నీ డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్నవారు కౌన్సిలర్లు బండారు స్వర్ణలత, భోజన శారద,పెంట బోయిన నాగరాజు, ఎంగిసాయి, ఎంగిప్రేమ లత తదితరులు పాల్గొన్నారు.

కైసర్ నగర్‌లో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 06 తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ పరిధిలోని కైసర్ నగర్‌లో 480 ఫ్లాట్లతో నిర్మించనున్న 4 ఇందిరమ్మ టవర్స్‌కు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో కుత్బుల్లా పూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని మంత్రులకు స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చేలా కైసర్ నగర్‌లో 480 కుటుంబాలకు గృహాలు అందుబాటులోకి రానుండటం సంతోషకరమన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని కోరారు.అనంతరం మంత్రులతో కలిసి ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎండీ గౌతం , జిల్లా కలెక్టర్ మనో చౌదరి , కార్పొరేషన్ చైర్మన్లు అజయ్, చరణ్ కౌశిక్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోలన్ హనుమంత్ రెడ్డి, కూన శ్రీనివాస్ గౌడ్ , ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఓటు బచావో దేశ బచావో మీద రౌండ్ టేబుల్ సమావేశం



(జగిత్యాల అక్టోబర్ 6 తెహెల్కా న్యూస్)

ఎఐసిసి పిలుపుమేరకు జగిత్యాల డీసీసీ అధ్యక్షులు గాజంగి. నందయ్య ఆధ్వర్యంలో ఇండియా మిత్రపక్షాల సంయుక్త ఆధ్వర్యంలో "ఓటు బచావో దేశ్ బచావో" కార్యక్రమం మీద రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి.లక్ష్మణ్ కుమార్, జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ బిజెపి ప్రభుత్వం ఓటు చోరీ ఏ విధంగా జరుగుతుందో ప్రజలకు తెలియజే యాలని ఇండియా కూటమి మిత్రపక్షాలు కలసికట్టుగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాన్ని బట్ట బయలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, సిపిఎం కార్యదర్శి సులోచన, చౌదరి, ఐశఫ్ సెక్రటరీ అక్రమ్,పీసీసీ సెక్రటరీ బండ శెంకర్, పీసీసీ సేవాదళ్ సెక్రటరీ ముకేష్ ఖన్నా, అతీఖ సెల్ చాంద్ పాస, టౌన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు సతీష్, ంఘ సెల్ అధ్యక్షులు దుమల. రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో బాలల భవిష్యత్తుకు భరోసా-ఘనంగా బాలసదనం ప్రారంభం

-ప్రారంభించినఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

తెహెల్కా న్యూస్ భువనగిరి6-10-2026

అనాథ,నిరాశ్రయులైన చిన్నారు లకు ఆశ్రయం కల్పించి వారి బం భవిష్యత్తుకు బాటలు వేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా ఏర్పాటుచేసిన బాల సదనం భువనగిరి పట్టణంలో ఘనంగా ప్రారం భమైంది.మహిళా,శిశు సంక్షేమ,వయోవృ ద్ధులశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ బాల సదనాన్ని జిల్లా సంక్షేమ అధికారి శ్రీనివాస్ సమ క్షంలో నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ము న్సిపల్ చైర్మన్ తంగళ్ళ పల్లి శ్రీవాణి రవి కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సి పల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ పాల్గొన్నారు. బాల సదనం లోని వసతులను,చిన్నా రులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడు తూ.తల్లిదండ్రులు లేని,ఆపదలో ఉన్న చిన్నారులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత.బాల సదనం లో పిల్లలకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, వైద్య సదుపాయం భద్రత అన్నీ కల్పిస్తాం. ఇక్కడ ఉన్న ప్రతి బిడ్డను మా బిడ్డగానే చూసుకుంటాం. వారికి మంచి భవిష్యత్తు ఇవ్వడమే మా లక్ష్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వం బాలల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది అని అన్నారు.మున్సిపల్ చైర్మన్ తంగాళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడు తూ..పట్టణంలో బాల సదనం ఏర్పాటుకావడం చాలాసంతోషం గా ఉంది.అనాథ పిల్లలకు ఇది నిజంగా ఒక ఇల్లు లాంటిది.పిల్ల ల సంరక్షణకు మున్సిపాలిటీ త రపునపూర్తి సహకారం అందిస్తాం చిన్నారులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకుంటాం అని అన్నారు. DWO శ్రీనివాస్ మా ట్లాడుతూ.బాలసదనం నిర్వహణ విధానం, ప్రభుత్వ పథకాలు,చైల్డ్ హెల్ప్ లైన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తంగాళ్లపల్లి రవి కుమార్ మున్సి పల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు,కోఆ ప్షన్ సభ్యులు,మహిళా శిశు సం క్షేమ శాఖ అధికారులు, సిబ్బంది కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల



సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ కేసులతో వేధిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసన

-బీఆర్ఎస్ నేత క్రిశాంక్ కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు..

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 06 తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ నేత క్రిశాంక్ పై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి జైలుకు పంపాలని కుట్ర చేస్తూ కక్షపూరితంగా వేధింపులకు గురి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ విధానాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు సికింద్రాబాద్ కోర్టుకు చేరుకుని సంఘీభావం తెలిపారు.బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ కోర్టుకు చేరుకుని క్రిశాంక్ కు మద్దతుగా నిలిచారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలను అణచివేయాలనే దురుద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు



బనాయిస్తోందని మండిపడ్డారు రాజ్యాంగాన్ని ప్రజా స్వామ్యాన్ని కాపాడటం కోసం పోరాడుతున్న బీఆర్ ఎస్ నాయకులను జైలుకు పంపాలని చూస్తే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. క్రిశాంక్ కు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం

(జనగామ అక్టోబర్ 6 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటు చోరీ కి బిజెపి ప్రభుత్వం పాల్పడదని ఆరోపించడం సిగ్గుచేటని దొంగే దొంగ దొంగ అని అరిచినట్లు ఉందని మొట్టమొదటి ఓటు చోరీ 1947 నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రధాని ఎవరు కావాలనే సందర్భంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కు మెజార్టీ ఉంటే ఒక్క ఓటు కూడా మద్దతు లేని నెహ్రూ ప్రధాని అయ్యారని ఆ రోజే కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ నాయకులు ఓటు చోరీకి పాల్పడ్డారని అదేవిధంగా 1975 అలహాబాద్ హైకోర్టు ఇందిరాగాంధీ లోక్సభ సభ్యత్వం రద్దు చేసిందని ఆ సమయంలో ఇందిరా గాంధీ ఎమర్జెన్సీని విధించి ప్రజాస్వామ్య వాదులం దరినీ జైల్లో నిర్బంధించారని అప్పుడే ప్రజల ఓటు చోరీ జరిగిందని అదేవిధంగా 1983లో భారత్ పౌరసత్వాన్ని సోనియా గాంధీ స్వీకరించారని మరి 1980లో ఢిల్లీలో సోనియా గాంధీ ఓటు వేయడం జరిగిందని మరి 1983లో భారత పౌరసత్వాన్ని స్వీకరించిన సోనియాగాంధీ అంతకంటే ముందు 1980లో ఢిల్లీలో ఓటు ఏ విధంగా వేశారని అప్పుడే కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ నాయకులు ఓటు చోరీ చేయడం జరిగిందని ఇవన్నీ చూస్తుంటే దొంగే దొంగ దొంగ అని అరుస్తున్నట్లు ఉన్నదని అలాంటప్పుడు కేరళ రాష్ట్రంలో కేరళ ముఖ్యమంత్రి వీడి సతీషన్ సర్ ప్రక్రియ వల్ల బోకస్ కమ్యూనిస్టు ఓట్లు తప్పించడం వల్లనే నేను ముఖ్యమంత్రిని కాగలిగానని చెప్పడం మీరు వినలేదా అని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు అయితే ఒక న్యాయం మిగతా రాష్ట్రాల్లో అయితే ఇంకొక న్యాయం ఎలా



వర్తిస్తుందని వారు ప్రశ్నించారు జనగామ జిల్లాలో డిసిసి అధ్యక్షురాలు ఓటు చోరీ జరిగిందాబిజెపి వాళ్లు ఓటు చోరీ చేశారని మాట్లాడుతున్నారని మరి డిసిసి అధ్యక్షురాలు ఇంట్లో ఏమన్నా ఓట్లు గల్లంత అయ్యాయా అని ప్రశ్నించారు కేంద్ర ప్రభుత్వం బయట దేశాల నుండి అక్రమంగా వచ్చిన పాకిస్తాన్ బంగ్లాదేశ్ రోహింగ్యాల ఓట్లను తప్పకుండా తొలగిస్తుందని దేశంలో అక్రమంగా చొరబడ్డా ఓటు హక్కు పొందిన వారి విషయంలో ఖబర్దార్ కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరి స్తుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి రాష్ట్ర నాయకులు బల్ల శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ లోన్ అంజిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వెంకటరెడ్డి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు నినావత్ రవి నాయక్ సందీప్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

కొండా లక్ష్మణ్ బాపూజీ కుమార్తె పవిత్ర వాణికి ఎమ్మెల్సీ ఇవ్వాలి

-తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం విజ్ఞప్తి

(ఖైరతాబాద్, అక్టోబర్ 6 తెహెల్కా న్యూస్)

సిరిసిల్ల సభలో పద్మశాలి సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ పదవి ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటిం చడం పట్ల తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం హర్షం వ్యక్తం చేసింది. పద్మశాలి కుటుంబానికి చెందిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కుమార్తె డాక్టర్ పవిత్ర వాణికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని సంఘం నాయకులు కోరారు.ఈ మేరకు బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం పొలిటికల్ విభాగం చైర్మన్ గుంటి నాగేష్, రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు మాట్లాడుతూ... తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం త్యజించి, తన ఇంటినే ఉద్యమ కార్యాలయంగా మార్చి పోరాడిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను గుర్తిస్తూ ఆయన కుమార్తె పవిత్ర వాణికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం సముచి తమన్నారు. వైద్యురాలిగా ప్రజలకు సేవలందిస్తున్న పవిత్ర వాణికి అవకాశం



కల్పిస్తే పద్మశాలి కుటుంబాల ఐక్యత, అభ్యున్నతితో పాటు బలహీన వర్గాల సేవకు మరింతగా కృషి చేసే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పద్మశాలీల పట్ల అభిమానం చూపించి పవిత్ర వాణికి ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మహిళా అధ్యక్షురాలు పద్మ, కోశాధికారి బింగి నవీన్, గుంటి సోనిష్ తదితరులు పాల్గొన్నారు.

ZPHS పసునూరు పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు

నాంపల్లి అక్టోబర్ 6తెహెల్కా న్యూస్

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం పసునూరు గ్రామం ZPHS పాఠశాల పూర్వ విద్యార్థులు పదవ తరగతి పూర్తయి 25 సంవత్సరాలైన సందర్భంగా వెంకట ంపేట గేట్ సమీపంలోని మైత్రి ఫంక్షన్ హాల్‌లో 'సిల్వర్ జూబ్లీ' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ, ప్రస్తుత ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సుధీర్ రెడ్డి 2027 మార్చి SSC పరీక్షల్లో ప్రథమ ర్యాంకు సాధించే విద్యార్థికి 50,000 నగదు బహుమతి ఇస్తానని ప్రకటిం చగా, పూర్వ విద్యార్థినులు సునీత, విజయనిర్మల 30,000 నగదు బహు మతిగా ఇస్తామని తెలిపారు. అంతేకాకుండా, పాఠశాల మౌలిక వసతుల కల్పనకు గాను మరో



10,000 విరాళంగా ప్రకటించారు.పాఠశాల అభి వృద్ధికి, విద్యార్థుల ప్రోత్సాహానికి సహకారం అందించిన పూర్వ విద్యార్థులకు ప్రధానోపా ధ్యాయులు నక్క యుగంధర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బిజినెస్

మళ్లీ ట్రిలియనీర్ అయిన ఎలాన్ మస్క్

రికార్డు స్థాయిలో సంపద!



ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు, టెస్లా, స్పేస్ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ మరోసారి ట్రిలియనీర్ల జాబితాలో చేరారు. మూడు నెలల విరామం తర్వాత ఆయన సంపద మళ్లీ 1 ట్రిలియన్ డాలర్ల మార్క్‌ను దాటింది. స్పేస్ఎక్స్, టెస్లా కంపెనీల షేర్ల విలువ గణనీయంగా పెరగడంతో సోమవారం ఒక్కరోజే ఆయన సంపద 65 బిలియన్ డాలర్లు పెరిగింది. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, మస్క్ ప్రస్తుత ఆస్తి విలువ 1.04 ట్రిలియన్ డాలర్లుగా ఉంది.ఈ నెల ఆరంభం నుంచి స్పేస్ఎక్స్ షేర్లు 13 శాతం, టెస్లా షేర్లు 6.7 శాతం మేర లాభపడ్డాయి. దీంతో ప్రపంచ కుబేరుల జాబితాలో మస్క్ తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నారు. రెండో స్థానంలో ఉన్న జెఫ్ బెజోస్ (సుమారు 371.5 బిలియన్ డాలర్లు) సంపద కంటే మస్క్ ఆస్తి దాదాపు మూడు రెట్లు ఎక్కువగా ఉండటం గమనార్హం.ఈ పెరుగుదల వెనుక స్పష్టమైన కారణాలున్నాయి. స్పేస్ఎక్స్ కంపెనీలో పెట్టుబడులకు మంచి అవకాశాలున్నాయని ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ మోర్గాన్ స్టాన్లీ నివేదిక ఇవ్వడం సానుకూల ప్రభావం చూపింది. దీనికి తోడు, ఇటీవల స్పేస్ఎక్స్ నిర్వహించిన 'స్టార్‌షిప్' ఫ్లైట్ టెస్ట్ విజయవంతం కావడం కూడా షేర్ల విలువ పెరిగేందుకు దోహదపడింది. మరోవైపు, టెస్లా కంపెనీ మూడో త్రైమాసికంలో అంచనాలకు మించి వాహనాలను డెలివరీ చేయడంతో శుక్రవారం నాడే మస్క్ సంపదకు 61 బిలియన్ డాలర్లు జతయ్యాయి.55 ఏళ్ల మస్క్ ఈ ఏడాది జూన్‌లో తొలిసారి ట్రిలియన్ డాలర్ల మార్క్‌ను దాటి, ఆ ఘనత సాధించిన మొదటి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు.

టాటా ట్రస్ట్‌లలో ముసలం.. లిస్టింగ్‌పై ట్రస్టీల మధ్య భగ్గుమన్న విభేదాలు



భారత కార్పొరేట్ దిగ్గజం టాటా గ్రూప్‌లో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడ్డాయి. టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌ను స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ చేసే అంశంపై 'సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్' (ఎస్‌డీటీటీ)లో తీవ్రమైన అభిప్రాయభేదాలు తలెత్తాయి. ట్రస్ట్‌లోని తోటి సభ్యులైన వేణు శ్రీనివాసన్, విజయ్ సింగ్‌లు బోర్డు తీర్మానాలను బలహీ నపరుస్తున్నారని, తమ బాధ్యతలను ఉల్లంఘి స్తున్నారని ఆరోపిస్తూ సీనియర్ ట్రస్టీలు ఒక లేఖ రాసినట్లు 'ఎన్డీటీవీ ప్రాఫిట్' తన కథనంలో వెల్లడిం చింది.ఈ లేఖపై సీనియర్ ట్రస్టీలు నోయెల్ ఎన్ టాటా, డారియస్ జె. ఖంబటా, నెవిల్లే ఎన్. టాటా, భాస్కర్ భట్ సంతకాలు చేశారు. టాటా సన్స్‌ను లిస్టింగ్ చేయకుండా ప్రైవేట్‌గా (అన్‌లిస్టెడ్) కొనసాగి ంచాలనేది చాలా ఏళ్లుగా ట్రస్ట్‌లు, కంపెనీ తీసుకున్న స్థిరమైన నిర్ణయమని వారు తమ లేఖలో స్పష్టం చేశారు.మార్చి 2024లో టాటా సన్స్ బోర్డు కూడా కంపెనీని అన్‌లిస్టెడ్‌గానే ఉంచాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆ తర్వాత జూలై 2025లో సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్, సర్ రతన్ టాటా ట్రస్ట్ సభ్యులు కూడా ఇదే నిర్ణయాన్ని పునరు ద్ఘాటించారు. ఈ విషయంపై ఆర్బీఐతో చర్చిం చాలని కూడా అంగీకరిం చారు.అయితే, ఈ తీర్మానా లను పక్కనపెట్టి, ట్రస్ట్‌లలో పునఃపరిశీలన కోరకుం డానే వేణు శ్రీనివాసన్, విజయ్ సింగ్‌లు బహిరంగ ంగా లిస్టింగ్‌కు మద్దతుగా ప్రకటనలు చేయడంపై సీనియర్ ట్రస్టీలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వారి చర్యలు ట్రస్ట్ తీర్మానాలకు విఘాతం కలిగిం చడమే కాకుండా, ఆర్బీఐతో జరుపుతున్న చర్చలపై కూడా ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఆర్బీఐ నిర్దేశించిన 'నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ' (ఎన్‌బీఎఫ్‌సీ) నిబంధనల నుంచి టాటా సన్స్‌కు మినహాయింపు లభించేలా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నట్లు ట్రస్టీలు తెలిపారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 28న టాటా ఎలక్ట్రానిక్స్ సిస్టమ్స్ సొల్యూషన్స్, టాటా కన్సల్టింగ్ ఇంజనీర్స్‌ను టాటా సన్స్‌లో విలీనం చేసే ప్రతిపాదనను కూడా పరిశీలించినట్లు వారు పేర్కొ న్నారు. ఆర్బీఐ నిబంధనలకు అనుగుణంగా కేవలం లిస్టింగ్ మాత్రమే కాకుండా అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను అన్వేషించాలని టాటా సన్స్ బోర్డు తమను కోరిందని, తాము అదే పని చేస్తున్నామని లేఖలో ట్రస్టీలు తమ చర్యలను సమర్థించుకున్నారు. ఈ పరిణామాలు టాటా సన్స్ భవిష్యత్తు, యాజమాన్య హోదాపై ట్రస్ట్‌లోని సభ్యుల మధ్య పెరుగుతున్న విభేదాలను స్పష్టం చేస్తున్నాయి.

భారత ఆటో రంగంలో ఆల్ టైమ్ రికార్డ్.. సెప్టెంబర్ సేల్స్‌లో సునామీ!



భారత ఆటోమొబైల్ రంగం సెప్టెంబర్ నెలలో సరికొ త్త చరిత్ర సృష్టించింది. పండుగ సీజన్ ప్రారంభం కావడంతో వినియోగదారుల నుంచి బలమైన డిమా ండ్ కనిపించింది. ఫలితంగా, దేశీయ ఆటోమొబైల్ రిటైల్ అమ్మకాలు రికార్డు స్థాయిలో 25,36,920 యూనిట్లకు చేరాయి. గతేడాది సెప్టెంబర్‌తో పోలిస్తే ఇది 31.82 శాతం అధికం. ఈ వివరాలను 'ఫెడరే షన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్' (ఎఫ్ఏడీఏ) తాజాగా విడుదల చేసిన గణాంకాలలో వెల్లడించింది. ఆగస్టు నెలతో పోల్చినా అమ్మకాలు 4.69 శాతం పెరిగాయి. భారత ఆటో పరిశ్రమ చరిత్రలో ఒకే నెలలో, ముఖ్యంగా సెప్టెంబర్‌లో ఈ స్థాయిలో అమ్మకాలు నమోదు కావడం ఇదే తొలిసారి.అయితే, ఈ 31.82 శాతం వార్షిక వృద్ధిని కొంత జాగ్రత్తగా చూడాలని ఫాడా హెచ్చరించింది. గతేడాది సెప్టెంబర్ 2025లో జీఎస్టీ 2.0 అమలు కానుందన్న ఊహాగానాలతో చాలామంది వాహనాల కొనుగోలును వాయిదా వేశారు. దీనివల్ల అప్పుడు అమ్మకాలు తక్కువగా నమోదయ్యాయి. ఈ 'లో-బేస్ ఎఫెక్ట్' కారణంగానే ఈ ఏడాది వృద్ధి శాతం భారీగా కనిపిస్తోందని ఫాడా ప్రెసిడెంట్ సాయి గిరిధర్ వివరించారు. వాస్తవానికి, 2027 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలో (ఏప్రిల్-సెప్టెంబర్) మొత్తం అమ్మకాలు 1,55,12,319 యూనిట్లకు చేరడం ఒక ముఖ్యమైన మైలురాయి అని ఆయన పేర్కొన్నారు. ఇది గతేడాది ఇదే సమయంతో పోలిస్తే 20.77 శాతం వృద్ధి.

స్పోర్ట్స్

భారత మహిళల జట్టు కొత్త కెప్టెన్ గా స్మృతి మంధాన



భారత మహిళా క్రికెట్ జట్టు నూతన సారథిగా స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన నియమితురాలైంది. ఈ మేరకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) మంగళవారం ప్రకటించింది. ఇప్పటివరకు కెప్టెన్‌గా ఉన్న హర్మన్‌ప్రీత్ కౌర్ అన్ని ఫార్మాట్ల సారథ్య బాధ్యతల నుంచి తప్పుకోవడంతో, ఆమె స్థానంలో వైట్-బాల్ క్రికెట్‌కు పూర్తిస్థాయి కెప్టెన్‌గా మంధాన బాధ్యతలు చేపట్టనుంది.2013లో అంతర్జాతీయ అరంగేట్రం చేసినప్పటి నుంచి జట్టులో కీలక సభ్యురాలిగా కొనసాగుతున్న స్మృతి మంధానకు సారథ్య బాధ్యతలు కొత్తేమీ కాదు. గతంలో ఆమె 18 టీ20లు, నాలుగు వన్డే మ్యాచ్‌లలో భారత జట్టును ముందుండి నడిపించింది. దేశీయ, ఫ్రాంచైజీ క్రికెట్‌లోనూ ఆమె తన నాయకత్వ పటిమను నిరూపించుకున్నారు. ముఖ్యంగా ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టును 2024, 2026 సంవత్సరాల్లో విజేతగా నిలిపి టైటిల్స్ అందించింది.తన నియామకంపై స్మృతి మంధాన స్పందిస్తూ, "భారత జట్టుకు నాయకత్వం వహించే అవకాశం లభించడం ఒక ప్రత్యేక గౌరవంగా భావిస్తున్నాను. నాపై నమ్మకం ఉంచిన బీసీసీఐ, సెలక్టర్లు, సహచర క్రీడాకా రిణులు, నాకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ అందించిన విశేష సేవలను నేను గౌరవిస్తున్నాను. ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి, భారత క్రికెట్‌ను మరిన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు నా వంతు కృషి చేస్తాను" అని ఒక ప్రకటనలో పేర్కొంది.స్మృతి మంధాన నియామకంపై బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్, కార్యదర్శి దేవజిత్ సైకియా హర్షం వ్యక్తం చేశారు. జట్టును విజయపథంలో నడిపించే సత్తా, అపార అనుభవం ఆమెకు ఉన్నాయని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. గౌహతిలో జరిగిన సమీక్షా సమావేశం అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. త్వరలో ప్రారంభం కానున్న జింబాబ్వే సిరీస్‌తో స్మృతి మంధాన కెప్టెన్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించనుంది.

టీమిండియా ఆ విధంగా మారడానికి కారణం అతడే: సెహ్వాగ్



భారత క్రికెట్ జట్టును నిర్భయమైన శక్తిగా తీర్చిదిద్దిన ఘనత మాజీ సారథి సౌరవ్ గంగూలీకే దక్కుతుందని టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అన్నాడు. ప్రత్యర్థి ఎలా ఆడితే, మనం కూడా అదే శైలిలో దీటుగా బదులివ్వాలనేది 'దాదా' సిద్ధాంతమని, అదే జట్టులో సమూల మార్పులకు కారణమైందని పేర్కొన్నాడు.ప్రస్తుతం తాను హోస్ట్ చేస్తున్న 'రైజ్ అండ్ ఫాల్' అనే రియాలిటీ షో ప్రమోషన్ సందర్భంగా సెహ్వాగ్ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "టీమిండియాను భయం ఎరుగని జట్టుగా మార్చిన పూర్తి క్రెడిట్ దాదాకే దక్కుతుంది. అతడు కెప్టెన్సీ పగ్గాలు చేపట్టిన తర్వాత, ప్రత్యర్థి శైలిలోనే మనం కూడా ఆడాలని మాకు స్పష్టంగా దిశానిర్దేశం చేశాడు. ఆస్ట్రేలియా ఆటగాళ్లు స్లెడ్జింగ్ చేస్తే, మనం కూడా అదే స్థాయిలో బదులివ్వాలని, గౌరవం ఇస్తే తిరిగి గౌరవించాలని చెప్పే వాడు. అందుకే, ఆధునిక భారత క్రికెట్ జట్టును నిర్మించిన ప్రధాన శిల్పుల్లో దాదా ఒకరు" అని సెహ్వాగ్ కొనియాడాడు. గంగూలీ నాయకత్వంలో విదేశీ గడ్డపై అత్యధిక మ్యాచ్‌లు గెలవడమే లక్ష్యంగా జట్టు ముందుకు సాగిందని సెహ్వాగ్ గుర్తు చేసుకున్నాడు. ఇదిలా ఉండగా, 'రైజ్ అండ్ ఫాల్' రియాలిటీ షో రెండో సీజన్‌కు వీరేంద్ర సెహ్వాగ్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నాడు. గత సీజన్‌కు అష్నీర్ గ్రోవర్ హోస్ట్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. 15 మంది కంటెస్టెంట్లు 42 రోజుల పాటు అధికారం, వ్యూహ ప్రతివ్యూహాలతో సాగించే ఈ పోటీలో ఈసారి ప్రేక్షకులు కూడా ఓటింగ్ ద్వారా భాగస్వా ములు కావొచ్చు. బనిజయ్ ఏషియా నిర్మిస్తున్న ఈ షో అమెజాన్ ఎంఎక్స్ ప్లేయర్‌లో ప్రసారం అవుతోంది.

కోహ్లీ ఇతరులను భలే అనుకరిస్తాడు.. సినిమాలకు పనికొస్తాడు: ద్రావిడ్



టీమిండియా మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీలో మరో టాలెంట్ ఉందని బ్యాటింగ్ దిగ్గజం రాహుల్ ద్రావిడ్ వెల్లడించాడు. కోహ్లీకి అద్భుతమైన నటన సామర్థ్యం ఉందని, భవిష్యత్తులో బాలీవు డ్‌లోనూ రాణించగలడని ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అభిషేక్ బచ్చన్‌తో కలిసి బీబీసీ ఏషియన్ నెట్‌వర్క్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ద్రావిడ్ ఈ విషయాలను పంచుకున్నాడు."విరాట్‌కు మిమిక్రీ చేసే సత్తా అమోఘం. అతను ఇతరులను చాలా బాగా అనుకరి స్తాడు. యువకుడిగా జట్టులోకి వచ్చినప్పుడు మేమం తా సీనియర్లం. అప్పుడు అతడి మిమిక్రీ నైపుణ్యం చూసి ఆశ్చర్యపోయేవాళ్లం. ఇప్పటికే చాలా యాడ్ ఫిల్మ్స్‌లో నటించాడు. అందులో అతను దాదాపు ఓ ప్రొఫెషనల్" అని ద్రావిడ్ వ్యాఖ్యా నించాడు. ఒకవేళ కోహ్లీ నటన వైపు వస్తే అతడి భార్య, ప్రముఖ నటి అనుష్క శర్మ టిప్స్ ఇవ్వొచ్చని ఇంటర్వ్యూయర్ సూచించారు. గతంలో ఓ యాడ్ షూటింగ్‌లోనే కోహ్లీ, అనుష్క తొలిసారి కలుసుకున్న విషయం తెలిసిందే.గతంలో సునీల్ గవాస్కర్, సయ్యద్ కిర్మాణీ, అజయ్ జడేజా వంటి వారు నటనలో రాణించ లేకపోయారని ద్రావిడ్ గుర్తుచే శాడు. తనకు మాత్రం నటనపై ఆసక్తి లేదని, తన బలాలు ఏంటో తనకు తెలుసని స్పష్టం చేశాడు. తనకు ఇష్టమైన క్రికెట్ సినిమాల జాబితాలో 'లగాన్', '83', 'ఘూమర్' ఉన్నాయని తెలిపాడు.గతంలో ప్ర ముఖ క్యాస్టింగ్ డైరెక్టర్ ముఖేష్ ఛాబ్రా కూడా కోహ్లీకి మంచి కామెడీ టైమింగ్, నటన, డ్యాన్స్ స్కిల్స్ ఉన్నాయని అభిప్రా యపడ్డారు. అయితే, రిటైర్మెంట్ తర్వాత కూడా క్రికెట్ అంశాలపైనే దృష్టి పెట్టాలని, సినిమాల్లోకి రావద్దని సూచించారు. కోహ్లీ నిజాయతీ పరుడని, అతడికి మోసం చేయడం తెలిదయని కితాబిచ్చారు.

‘ది ఫిక్స్’.. హాలీవుడ్ నుంచి భారత్ లోకి మరో యాక్షన్ థ్రిల్లర్

హాలీవుడ్ సీనియర్ యాక్షన్ హీరో లియామ్ నీసన్ నటించిన తాజా చిత్రం ‘ది ఫిక్స్’ భారత ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమైంది. ఈ ఉత్కంఠభరిత యాక్షన్ థ్రిల్లర్ డ్రామా సినిమాను ఈ ఏడాది అక్టోబర్ 23న దేశవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ అధికారికంగా ప్రకటించింది.ఇక సినిమా కథ విషయానికొస్తే, టెహ్రాన్‌లోని అత్యంత ప్రమాదకరమైన ప్రాంతంలో చిక్కుకున్న ఒక బందీని కాపాడటానికి ముందుకొచ్చిన మాజీ సీఐఏ ఏజెంట్ల బృందం చుట్టూ తిరుగుతుంది. ఈ అసాధ్యమైన మిషన్‌ను పూర్తి చేయడమే వారి లక్ష్యం. ఈ టీమ్‌కు నాయకుడు ‘లారీ’ పాత్రలో లియామ్ నీసన్ నటించగా, జకారీ లెవీ ‘టక్కర్’ అనే మరో కీలక పాత్రలో నటించారు. గై మోషే ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో భారత ప్రేక్షకులకు సుపరిచితమైన నటి ఎల్నాజ్ నొరౌజీ ఒక ముఖ్యమైన పాత్రలో నటించడం విశేషం. లియామ్ నీసన్‌తో ఆమెకు ఇది రెండో సినిమా. ఈ సినిమా షూటింగ్ అనుభవాలను పంచుకుంటూ, విరామ సమయంలో తోటి నటులతో కలిసి పోకర్ ఆడటం నేర్చుకున్నానని ఆమె తెలిపారు. జారా అనే మానసికంగా సంక్లిష్టమైన పాత్రలో నటించడం తనకు పెద్ద సవాల్ అని ఆమె పేర్కొన్నారు. పాత్ర స్వభావాన్ని అర్థం చేసుకోవడానికి, అలాంటి అనుభవాలు ఉన్న వ్యక్తులతో కూడా మాట్లాడినట్లు వివరించారు. నిజ జీవితానికి చెందిన మాజీ సీఐఏ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ అధికారి బాజెల్ బాజ్ జీవితం స్ఫూర్తితో ఈ సినిమా కథను రూపొందించారు.



ప్యారిస్‌లో చీరకట్టుతో జాన్వీ.

అందరి చూపు ఆ జ్యూయలరీ బ్లౌజ్‌పైనే!

బాలీవుడ్ యువ నటి జాన్వీ కపూర్ మరోసారి తన ఫ్యాషన్ సెన్స్‌తో అందరినీ అబ్బురపరిచారు. ప్యారిస్‌లో జరిగిన ఓ గాలా ఈవెంట్‌లో ఆమె ధరించిన ప్రత్యేకమైన చీరకట్టు ఇప్పుడు అంతర్జాతీయ ఫ్యాషన్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. భారతీయ హస్తకళకు ఆధునిక సొబగులు అద్దిన ఈ లుక్‌తో జాన్వీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమానికి జాన్వీ న్యూఢిల్లీకి చెందిన ‘పంకజ్ ఎస్. హెరిటేజ్’ లేబుల్ డిజైన్ చేసిన చీరను ఎంచుకున్నారు. సహజమైన ఐవరీ రంగులో ఉన్న ఈ చీరను చారిత్రక ప్రాధాన్యమున్న 460-కౌంట్ బెంగాల్ మస్లిన్ ఫ్యాబ్రిక్‌తో తయారు చేశారు. మొఘలుల కాలంలో ఢాకా ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన ఈ వస్త్రాన్ని ‘బాఫ్ట్ హవా’ (నేసిన గాలి) అని పిలిచేవారు. అంతటి సున్నితమైన చీరపై తెల్లటి చికంకారీ ఎంబ్రాయిడరీ అదనపు అందాన్ని తెచ్చిపెట్టింది. అయితే, ఈ చీరకట్టులో అసలైన హైలైట్ ఆమె ధరించిన బ్లౌజ్. ఈ బ్లౌజ్ స్లీవ్స్‌ను పోల్కీలు, గార్నెట్‌లు, పచ్చలతో దట్టంగా పొదిగారు. ఈ స్లీవ్స్ భుజాలపై నుంచి జాలువారుతున్న ఆభరణాల్లా కనిపించడంతో జాన్వీ మెడలో ఎలాంటి నెక్లెస్ ధరించకుండానే సంపూర్ణమైన లుక్‌ను సాధిం చారు. దీనికి తగ్గట్టుగా కోల్‌కతాకు చెందిన ‘విర్రాయా జ్యూయలరీ’ చెవిపోగులు, కఫ్‌లతో పాటు స్లీవ్స్‌కు మ్యాచింగ్ అయ్యేలా పచ్చలు పొదిగిన ఉంగరాన్ని ధరించారు.మేకప్ ఆర్టిస్ట్ నోరా కౌర్కిస్ అందించిన సాఫ్ట్ గ్లామ్ మేకప్, స్లీక్ బన్ హెయిర్‌స్టైల్ ఈ లుక్‌ను మరింత ఉన్నతంగా నిలబెట్టాయి. మొత్తం మీద, జాన్వీ కపూర్ లుక్ భారతీయ వారసత్వ హస్తకళకు, ఆధునిక ఫ్యాషన్‌కు మధ్య అద్భుతమైన వారధిలా నిలిచిందని ఫ్యాషన్ విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు.



‘ది ట్రెయిటర్స్’- 20 మంది సెలబ్రిటీలతో సరికొత్త రియాలిటీ షో- హోస్ట్‌గా తేజ సజ్జా

టాలీవుడ్ యంగ్ హీరో తేజ సజ్జా సరికొత్త అవతారంలోకి మారారు. నటుడిగా వరుస సినిమాలతో దూసుకుఎ ోతున్న ఆయన, ఇప్పుడు హోస్ట్‌గా ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమ య్యారు. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ ప్రైమ్ వీడియో లో స్ట్రీమింగ్ కానున్న ‘ది ట్రెయిటర్స్ తెలుగు’ అనే రియాలిటీ షోకు తేజ హోస్ట్‌గా వ్యవహరించనున్నారు. “మోసం ఇక్కడ కొత్త రూల్” అనేది క్యాప్షన్. మంగళవారం ఈ షోకు సంబంధించిన ట్రైలర్‌ను నిర్వాహకులు విడుదల చేశారు .ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆదరణ పొందిన ‘ది ట్రెయిటర్స్’ ఫార్మాట్‌ను తొలిసారిగా తెలుగులోకి తీసుకువస్తున్నారు. ఈ షోలో వివిధ రంగాలకు చెందిన 20 మంది ప్రముఖులు పాల్గొంటున్నారు. వారిలో సింగర్ చిన్మయి శ్రీపాద, నటులు హర్షవర్ధన్, ప్రగతి, శ్రీదేవి చౌదరి, నిఖిల్ విజయేంద్ర సింహ, విద్యుల్లత రామన్, విష్ణు ఓయ్, సాయి రోనక్ వంటి పలువురు సెలబ్రిటీలు ఉన్నారు.ఈ షో గురించి తేజ సజ్జా మాట్లాడుతూ.. “‘ది ట్రెయిటర్స్ తెలుగు’కు హోస్ట్‌గా వ్యవహరించడం నాకు పూర్తిగా కొత్త అనుభవం. ఇప్పటివరకు నేను చేసిన వాటికి ఇది పూర్తి భిన్నమైనది కావడంతో చాలా ఉత్సాహంగా ఉన్నాను” అని తెలిపారు. “ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన ఒక ఫార్మాట్‌ను తొలిసారి తెలుగులోకి మన అభిరుచికి తగ్గట్టుగా తీసుకురావడం సంతోషంగా ఉంది” అని ఆయన పేర్కొన్నారు.“నిజం చెప్పాలంటే, ఈ గేమ్ కంటెస్టెంట్స్‌కు ఎంత అనూహ్యమో, హోస్ట్‌గా నాక్కూడా అంతే అనూహ్యం. ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో క్షణాల్లో మారిపోతుంది. అబద్ధాలు, మైండ్ గేమ్స్, ఊహించని పొత్తులతో ఈ షో చాలా ఆసక్తికరంగా సాగుతుంది. ఈ షోతో ప్రేక్షకులు కూడా ఎంతో ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను,” అని తేజ వివరించారు. అబద్ధాలు, నమ్మకద్రోహాల మధ్య సాగే ఈ సైకలాజికల్ గేమ్ షో త్వరలోనే ప్రైమ్ వీడియోలో ప్రసారం కానుంది.





PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com